

కుల సంఘాలు రాజకీయ పార్టీలకు ఊడిగం చేయొద్దు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



మన వారసత్వ సంపద.. గండికోట

సంపుటి : 03 సంచిక : 329 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 13-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## త్వరలోనే పార్టీ సభ్యత్వం,
# కమిటీలు పూర్తి చేయనున్నాం

### వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుదాం

'వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు అధైర్య పడొద్దు'

వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలనే నిశ్చయంతో ఉన్నాం

ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రీజనల్ కో ఆర్డినేటర్ పీవీ మిథున్‌రెడ్డి



క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నామని, సంస్థాగత కమిటీలు త్వరలోనే పూర్తి చేస్తామని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో--ఆర్డినేటర్, రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మిగతా 2లో

### అత్యాధునిక టెక్నాలజీతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు



బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో 4 గిన్నిస్ రికార్డులు

నూతన సాంకేతికతతో అద్భుతంగా నిర్మించారన్న గడ్కరీ

ఈ రికార్డులు దేశానికి, ఏపీకి గర్వకారణమన్న చంద్రబాబు

నేషనల్ హైవేస్ అథరిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ), రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ కలిసి బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ (NH-544G)లో అసా ధారణ వేగంతో రహదారి మిగతా 2లో

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్
# తెలంగాణతో న్యాయపోరాటానికి ఏపీ సిద్ధం

### అన్ని అనుమతుల తర్వాతే ప్రాజెక్టు చేపడతాం

విచారణ నేపథ్యంలో న్యాయ బృందంతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష

వృథగా పోయే గోదావరి నీటిని వాడుకోవడమే లక్ష్యమని ఏపీ వాదన

ఇది ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధమంటూ తెలంగాణ తీవ్ర అభ్యంతరం



పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం (జనవరి 12న) విచారణ జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపోరాటానికి పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది. మిగతా 2లో

## జనసేనతో పొత్తులేదు ఒంటరిగా బరిలో ఉంటాం



- దేశంలో ఉపాధి హామీ పథకం 1960ల నుంచే అమలులో ఉన్నప్పటికీ, దశాబ్దాలుగా వచ్చిన ప్రతి పథకం నిర్మాణాత్మక లోపాలు, లీకేజీలు, అవినీతితో బారిన పడి పేద ప్రజలకు అన్యాయం జరిగిందని రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.
- ఈ లోపాలను సరిదిద్ది పారదర్శకత, జవాబుదారీతనం కలిగిన ఆధునిక సాంకేతికతతో వీబీ జీ రామ్ జీ చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు.
- పార్టీ కార్యాలయంలో ఉపాధి పథకంపై కార్యాశాల నిర్వహించారు.

దేశంలో ఉపాధి హామీ పథకం 1960ల నుంచే అమలులో ఉన్నప్పటికీ, దశాబ్దాలుగా వచ్చిన ప్రతి పథకం నిర్మాణాత్మక లోపాలు, లీకేజీలు, అవినీతితో బారిన పడి పేద ప్రజలకు అన్యాయం జరిగిందని మిగతా 2లో

## కో ఆప్షన్ సభ్యులుగా
# ట్రాన్స్ జెండర్స్

### ఇకపై వారిని పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షలు
### తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో కోత
### రెండేళ్లలోనే అద్భుతాలు చేశామనిచెప్పడంలేదు

తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం కోరుకుంటోంది

ట్రాన్స్ జెండర్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పారు.

రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కో ఆప్షన్ మెంబర్ గా ఒక ట్రాన్స్ జెండర్ ని కార్పొరేటర్ గా నామినేట్ చేయాలని సూచించారు.

తద్వారా వారి సమస్యలపై వారు మాట్లాడుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు.

దీనికి సంబంధించి వచ్చే కేబినెట్ సమావేశంలో ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు.

వీరికి అవకాశం ఇవ్వడం ద్వారా వారి సమస్యలను మనం ప్రస్తావించడం కాకుండా వారి సమస్యలను వారే ప్రస్తావిస్తారని అలాగే ఈ సమాజంలో వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు.

'బాల భరోసా', 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రజాభవన్ లో ఆయన ప్రారంభించారు.

ప్రభుత్వ ఉద్యోగుల తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల జీతంలో 10-15 శాతం కోత విధిస్తామన్నారు

కోత విధించిన డబ్బును తల్లిదండ్రుల ఖాతాల్లో వేస్తామన్నారు.



ట్రాన్స్ జెండర్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కో ఆప్షన్ మెంబర్ గా ఒక ట్రాన్స్ జెండర్ ని కార్పొరేటర్ గా నామినేట్ చేయాలని సూచించారు.తద్వారా వారి సమస్యలపై వారు మాట్లాడుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. దీనికి సంబంధించి వచ్చే కేబినెట్ సమావేశంలో ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. వీరికి అవకాశం ఇవ్వడం ద్వారా వారి సమస్యలను మనం ప్రస్తావించడం కాకుండా వారి సమస్యలను వారే మిగతా 2లో

## సికింద్రాబాద్‌ను ముక్కలు చేస్తే సహించేది లేదు



- డీలిమిటేషన్ పేరుతో సికింద్రాబాద్ ను ముక్కలు చేస్తే సహించేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసానిd శ్రీనివాస్ యాదవ్ అన్నారు.
- సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు.
- అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామన్నారు. సికింద్రాబాద్ లోని బాలం రాయిలీ ప్యాలెస్ లో లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

డీలిమిటేషన్ పేరుతో సికింద్రాబాద్ ను ముక్కలు చేస్తే సహించేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. మిగతా 2లో

## వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడిని నేనే..

అగ్రరాజ్యం అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన పోస్టు చేశారు.



అగ్రరాజ్యం అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన పోస్టు చేశారు. తనను తాను వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రకటించుకున్నాడు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్‌లో మిగతా 2లో

## ఇజ్రాయెల్‌ను ఒక దేశంగా ఇరాన్ గుర్తించదు

ఇరాన్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలకు ఇరాన్ ఘాటుగా స్పందించింది.



ఇరాన్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలకు ఇరాన్ ఘాటుగా స్పందించింది.తమ దేశంపై యూఎస్ సైనిక జోక్యానికి దిగితే, మిగతా 2లో

## దేనికైనా రెడీ.. ట్రంప్‌కు క్యూబా అదిరిపోయే కౌంటర్

నిబంధనలను నిర్దేశించే నైతిక అధికారం అమెరికాకు లేదంటూ ఘాటుగా స్పందించింది.అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలపై క్యూబా అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్-కానెల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు.



హవానా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్యూబాకు హెచ్చరికలు జారీ చేశారు. వెనెజువెలా నుంచి చమురు కానీ, నిధులు కానీ కావాలంటే తమతో త్వరగా ఒప్పందం మిగతా 2లో

## జగన్ 'బెంగళూరు ప్యాలెస్' కుట్రలపై
# సీబీఐ విచారణ జరపాలి



- యలహంక ప్యాలెస్‌లో ఏపీపై కుట్రలకు జగన్ పథక రచన చేస్తున్నారని ఆరోపణ
- బెంగళూరులో ఏం జరుగుతుందో తేల్చాలని కేంద్రానికి ఎంపీ లేఖ
- అసెంబ్లీకి రాకుండా దొంగ సంతకాలతో జీతాలు తీసుకుంటున్నారని ధ్వజం

వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి బెంగళూరులోని తన యలహంక ప్యాలెస్ వేదికగా ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా మిగతా 2లో

## డెడ్‌లైన్ ఇచ్చినా
# ఖర్చు పెట్టరా?

### రాష్ట్ర పునర్నిర్మాణంలో యువశక్తిది కీలక పాత్ర

ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా?

స్వామి వివేకానంద ఆదర్శాల నుంచే జాతీయ యువజన దినోత్సవానికి ప్రేరణ లభిస్తుందన్న సీఎం చంద్రబాబు

స్వామి వివేకానంద జీవితం భారత యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, సేవాభావాన్ని నింపిందన్న వ్యాఖ్య

సనాతన ధర్మం గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, యువతకు ఆదర్శప్రాయుడన్న లోకేశ్

అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు (సెక్రటరీలు), విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధానంగా కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై మండిపడ్డారు.

ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు.

ఈనెల (జనవరి) 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు.

అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు (సెక్రటరీలు), విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై మండిపడ్డారు. మిగతా 2లో

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ, యువతే దేశానికి అసలైన బలమని ఎక్స్ వేదికగా కొనియాడారు. వివేకానందుని జీవితం యువతలో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని, సేవాభావాన్ని నింపుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## సంక్రాంతి సంబరాల్లో కూటమి నేతల మాఫియా



- సంక్రాంతి సంబరాల పేరిట కోడి పందేలు నిర్వహించి వేల కోట్లు దోపిడి చేసేలా కూటమి నాయకులు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ అన్నారు.
- కూటమి ప్రజాప్రతినిధుల అండదండలతో రాష్ట్ర వ్యాప్తంగా 450కి పైగా బరులు సిద్ధం చేశారని, ప్రతి నిర్వాహకుడి నుంచి కోటి నుంచి కోటిన్నర వరకు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. మిగతా 2లో

## వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడిని నేనే..

డోనాల్డ్ ట్రంప్ పోస్ట్ చేశాడుఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది. డ్రగ్స్ అక్రమరవాణా ఆరోపణలతో ఇటీవలే వెనిజులాపై దాడి చేసి.. ఆ దేశ అధ్యక్షుడిగా ఉన్న నికోలస్ మదురోను అమెరికా సైన్యం ఎత్తుకొచ్చిన విషయం అందిరికీ తెలిసిందే.ఇప్పుడే అందిన వార్త ఇది! మేము ఈ వార్తను అప్డేట్ చేస్తున్నాము. మీకు తొలుత ఈ వార్తను అందించే ప్రయత్నం చేస్తాం. ఎప్పటికప్పుడు అప్డేట్స్ కోసం ఈ పేజీని రిఫ్రెష్ చేయండి. ఈ వార్తకు సంబంధించిన మిగతా కథనాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ఖాతాలో వెనుజువెలాకు తాత్కాలిక అధ్యక్షుడిగా తనను తాను ప్రకటించుకున్నారు. డ్రగ్స్ ఆరోపణల నేపథ్యంలో వెనుజువెలాపై సైనిక చర్యకు పాల్పడి, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించిన తర్వాత ఈ ప్రకటన చేశారు.వెనుజువెలాలో స్థిరమైన ప్రభుత్వం కొలువు తీరే వరకు తమ పర్యవేక్షణ ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. ఈ చర్య అంతర్జాతీయంగా కొత్త ఆందోళనలకు దారితీసింది. బలమైన దేశాలు బలహీన దేశాలను లక్ష్యంగా చేసుకుంటే పరిస్థితి ఏంటనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

## ఇజ్రాయెల్‌ను ఒక దేశంగా ఇరాన్ గుర్తించదు

ఈ ప్రాంతంలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలు, ఇజ్రాయెల్ లక్ష్యంగా దాడులు చేస్తామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ వార్నింగ్ ఇచ్చారు.అయితే, ఆందోళనకారులకు ఏదైనా జరిగితే రంగంలోకి దిగుతామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేయడంతో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ట్రంప్ పేరును ప్రస్తావించకుండా ఓ కార్టూన్‌ను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు. అహంకారం, గర్వం తలకెక్కి ఈ ప్రపంచాన్నే శాసించాలని అనుకుంటున్నాడంటూ ఆ పోస్ట్ లో తెలిపారు. అమెరికా తమపై దాడి చేస్తే ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించారు. ఇజ్రాయెల్‌ను ఒక దేశంగా ఇరాన్ గుర్తించదని, పాలస్తీనా నుంచి ఆక్రమించుకున్న భూభాగంగా మాత్రమే పరిగణిస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇరాన్ అమెరికా, ఇజ్రాయెల్‌లతో ఆర్థిక, మేధో, సైనిక, ఉగ్రవాద రంగాల్లో పోరాడుతోందని ఖమేనీ పేర్కొన్నారు.ఇరాన్ తాజా హెచ్చరికలతో ఇజ్రాయెల్ అప్రమత్తం అయింది.

## దేనికైనా రెడీ.. ట్రంప్‌కు క్యూబా అదిరిపోయే కౌంటర్

చేసుకోవాలని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌నకు క్యూబా కౌంటరిచ్చింది. నిబంధనలను నిర్దేశించే నైతిక అధికారం అమెరికాకు లేదంటూ ఘాటుగా స్పందించింది.అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలపై క్యూబా అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్-కానెల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ క్రమంలో క్యూబా ఒక స్వేచ్ఛాయుతమైన, స్వతంత్ర, సార్వభౌమ దేశం. మేము ఏం చేయాలో ఎవరూ నిర్దేశించాల్సిన అవసరం లేదు. క్యూబా ఎప్పుడూ సంఘర్షణను కోరుకోదు. చివరి రక్తపు బొట్టు వరకు మాతృభూమిని రక్షించడానికి సిద్ధంగా ఉంది. ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనేందుకు క్యూబా సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు.మరోవైపు.. క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ స్పందిస్తూ.. ప్రపంచ శాంతి ముప్పు కలిగించే విధంగా అమెరికా వ్యవహరిస్తోంది. నేరపూరిత రీతిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యలు ఉన్నాయి అంటూ ఘాటు విమర్శలు గుప్పించారు. ఏ దేశం నుండి అయినా ఇంధనాన్ని దిగుమతి చేసుకునే హక్కు క్యూబాకు ఉందని వివరణ ఇచ్చారు.

## జనసేనతో పొత్తులేదు ఒంటరిగా బరిలో ఉంటాం

రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ లోపాలను సరిదిద్ది పారదర్శకత, జవాబుదారీతనం కలిగిన ఆధునిక సాంకేతికతతో వీబీ జీ రామ్ జీ చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు.పార్టీ కార్యాలయంలో ఉపాధి పథకంపై కార్యాశాల నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారతదేశం 2047 నాటికి వికసిత్ భారత్‌గా మారే దిశగా దృఢంగా ముందుకెళ్తోందని పేర్కొన్నారు. ఒకప్పుడు 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ నేడు అతిపెద్ద 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోందని తెలిపారు. మారుతున్న ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా పాత సంక్షేమ మోడళ్లలో మార్పులు అవసరమని, అందుకే వీబీ జీ రామ్?జీ చట్టం అవసరమే కాకుండా అనివార్యమని స్పష్టం చేశారు.

## సికింద్రాబాద్‌ను ముక్కలు చేస్తే సహించేది లేదు

అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామన్నారు. సికింద్రాబాద్ లోని బాలం రాయిలీ ప్యాలెస్ లో లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రేటర్ సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు.. ప్రత్యేక జిల్లాను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరిగిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారితే.. కాంగ్రెస్ పాలనలో గ్లోబల్ సిటీ సర్వనాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ పేరుతో 150 డివిజన్లలను 300 డివిజన్లు చేయడంలో ప్రజలు, ప్రజాప్రతినిధుల సలహాలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదా అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి శాంతియాత్ర చేపడుతామని తెలిపారు. సంక్రాంతి తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. నల్లజెండాలతో శాంతియాత్ర చేపట్టి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జేబీఎస్ ను ముట్టడిస్తామని తెలిపారు. ఆపై బంద్ కు పిలుపునిస్తామని చెప్పారు.

## జగన్ 'బెంగళూరు ప్యాలెస్' కుట్రలపై సీబీఐ విచారణ జరపాలి

కుట్రలు పన్నుతున్నారని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సంచలన ఆరోపణలు చేశారు. అక్కడ జరుగుతున్న వ్యవహారాలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసిన ఆయన ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని వెల్లడించారు. ఆదివారం ఉండవల్లిలో మీడియాతో మాట్లాడిన ఎంపీ తాడేపల్లి ప్యాలెస్ కృష్ణా నది సమీపంలోనే ఉన్నా ఎప్పుడైనా మునిగిందా అని ప్రశ్నించారు.వైసీపీ ఎంపీలు అవినాశ్ రెడ్డి, మిథున్‌రెడ్డిల ఆస్తులు అసాధారణంగా పెరగడంపై దేశంలోని ఇతర ఎంపీలు సైతం ఆశ్చర్యపోతున్నారని అప్పలనాయుడు పేర్కొన్నారు. దోపిడీలు, భూకబ్జాలు, బెదిరింపుల ద్వారానే వారు ఈ సంపద కూడబెట్టారని ఆరోపించారు. మరోవైపు, వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరుకాకుండా కేవలం దొంగ సంతకాలతో జీతభత్యాలు పొందుతున్నారని విమర్శించారు. జగన్ కనీసం తనను గెలిపించిన పులివెందుల ప్రజల సమస్యల కోసమైనా అసెంబ్లీకి రావాలని ఆయన హితవు పలికారు.మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారని, ఇప్పుడు సీఎం చంద్రబాబు అమరావతిని నిర్మిస్తుంటే దానికి తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. అమరావతి అంటే జగన్‌కు ఇష్టమని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడం హాస్యాస్పదమన్నారు. అమరావతి అభివృద్ధిపై ఒక వీడియోను రూపొందించి, బెంగళూరు ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కు పంపుతానని ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు.

## సంక్రాంతి సంబరాల్లో కూటమి నేతల మాఫియా

సంక్రాంతి సంబరాల పేరిట కోడి పందేలు నిర్వహించి వేల కోట్లు దోపిడి చేసేలా కూటమి నాయకులు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ అన్నారు. కూటమి ప్రజాప్రతినిధుల అండదండలతో రాష్ట్ర వ్యాప్తంగా 450కి పైగా బరులు సిద్ధం చేశారని, ప్రతి నిర్వాహకుడి నుంచి కోటి నుంచి కోటిన్నర వరకు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు.అంతే కాకుండా ఒక్కో బరి వద్ద సగటున 40 వరకు పందేలు నిర్వహిస్తారని, ఒక్కో పందెం విలువ విలువ రూ.5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఉంటుందని, అందులోనూ కూటమి ప్రజాప్రతినిధులకు వాటాలు చెల్లించేలా ఒప్పందాలు జరిగాయని చెప్పారు. ఇవే కాకుండా ఆ కోడి పందేల బరుల వద్ద ఫుడ్ స్టాళ్లు, లిక్కర్ అమ్మకాలు, కూల్ డ్రింక్స్, పేకాట డెన్‌లు నిర్వహిస్తూ అధికార పార్టీ నాయకులు మరో భారీ దోపిడీకి తెరదీశారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పుత్తా శివశంకర్ వివరించారు. ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే..:క్రికెట్‌లో ఐపీఎల్ తరహాలో, ఈ సంక్రాంతి సంబరాల్లో రాష్ట్రంలో 'కేపీఎల్' (కోడి పందేల లీగ్)కు సిద్ధమయ్యారు. అందుకోసం ఎక్కడికక్కడ కూటమి నేతలు, నాయకులు ఒక మాఫియాలా మారి, రాష్ట్రమంతా భారీ ఏర్పాట్లు చేశారు. అసలు కోడి పందేలను నిర్వహించకూడదని హైకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నా, వాటిని యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ, పోలీసులతో కుమ్మక్కై వాటి ద్వారా వేల కోట్లు దోచుకునేందుకు కూటమి నాయకులు ఈ సంక్రాంతి సంబరాల్లో స్కెచ్ వేసుకున్నారు.

## కుల సంఘాలు రాజకీయ పార్టీలకు ఊడిగం చేయొద్దు

కుల సంఘాలు కుల సంఘంలా ఉండాలి తప్ప రాజకీయ పార్టీలకు ఊడిగం చేయవద్దని, అలా చేస్తే మన హక్కులను ఖతం పట్టించినట్లేనని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.కులం ఎంత ఐక్యంగా ఉంటే రాజకీయ నాయకులకు అంత బలం ఉంటుందన్నారు. ఇవాళ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ మరియు ఉప సర్పెంచ్?లకు సన్మానం, 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. సంఘాలు చచ్చిపోతే చైతన్యం చచ్చిపోతుందని చైతన్యం చచ్చిపోతే అణగారిన జాతులకు అండ లేకుండా పోతుందన్నారు. అణిచివేతకు గురవుతున్న వారికి, సంఖ్య ఉండి కూడా విద్య ఉద్యోగం రాజకీయం ఆర్థికపరంగా అవకాశాలు రానివారికి సంఘం కావాల్సిందేనన్నారు.

## మన వారసత్వ సంపద.. గండికోట

'గండికోట చారిత్రాత్మక కట్టడం.. మన వారసత్వ సంపద. సుందరమైన ప్రకృతి సోయగం గండికోట సొంతం.. మత సామరస్యానికి ప్రతీక' అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. మూడు రోజుల పాటు జరిగే గండికోట ఉత్సవాలు ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ.78 కోట్ల నిధులతో గండికోటను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పరిశ్రమలకిచ్చే రాయితీలను పర్యాటకరంగానికి ఇస్తుండడంతో ఇక్కడ త్వరలోనే ఒబెరాయ్ హోటల్ నిర్మాణం జరుగుతుందన్నారు. యునెస్కో సహకారంతో గండికోటను వారసత్వ సంపదగా గుర్తించేందుకు కృషి చేస్తున్నామని, పర్యాటక ప్రాంతాలను తిలకించే వారికి అవసరమైన అన్ని సదుపాయాలను, వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

# కో ఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్స్

ప్రస్తావిస్తారని అలాగే ఈ సమాజంలో వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. 'బాల భరోసా', 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రజాభవన్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక విషయాలు ప్రస్తావించారు. ట్రాన్స్ జెండర్స్ కు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల జీతంలో 10-15 శాతం కోత విధిస్తామన్నారు. కోత విధించిన డబ్బును తల్లిదండ్రుల ఖాతాల్లో వేస్తామన్నారు.ఈ విషయంలో ఈ బడ్జెట్ సమావేశాల్లోనే చట్టం చేస్తామన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలకు ఫిర్యాదు చేస్తే వారి జీతాల్లో కోత విధిస్తామన్నారు. తల్లిందండ్రులను నిర్లక్ష్యం చేసే వారిని మనమే దారిలోకి తీసుకురావాల్సిన అవసరం ఈప్రభుత్వానికి ఉందన్నారు. తల్లిదండ్రులపై బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిఒక్కరికీ వైద్యం అందించాలనే ప్రణాళికలను ఈ ప్రభుత్వం సిద్ధం చేస్తోందన్నారు.తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం కోరుకుంటోందని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్నదే మా ఉద్దేశం అని వర్గీకరణ కారణంగా కొందరిలో అసంతృప్తి ఉన్నా త్వరలో సర్దుకుంటాయన్నారు. వందేళ్ల తర్వాత తొలిసారి జనగణనతో పాటు కులగణన చేశామన్నారు. జనాభా దమాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని చూస్తోందన్నారు. ఈ ఏడాదిలో కేంద్రం చేస్తున్న జనగణన తెలంగాణ జనగణన మోడల్ ను కాపీ కొట్టిందన్నారు. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. రెండేళ్ల మా పాలనలో అన్ని సమస్యలు పరిష్కరించామని, అద్భుతాలు చేశామని నేను చెప్పడం లేదు. కానీ ఉన్న సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోందన్నారు. ఒకప్పుడు ఈ ప్రజాభవన్ లోకి అడుగు పెట్టేందుకు నాలుగు గంటలు ఎదురు చూసినా గద్దర్ రాలేకపోయారు. కొద్ది మంది శ్రీమంతులు, బడా వ్యక్తులకే ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు సామాన్యులు కూడా ఇక్కడకు రావొచ్చు. ధర్మగంట కొట్టవచ్చు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం కోరుకుంటోందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్నదే మా ఉద్దేశం అన్నారు. ప్రజా సమస్యలను. ఇంకా చేయాల్సింది చాలా ఉందని ఈ ప్రజాప్రభుత్వానికి అండగా ఉండాలని తెలంగాణను దేశంలోనే అభివృద్ధి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దివ్యాంగులను ఈ ప్రభుత్వం సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తోందని అందుకే దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో నిలబడేలా మా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.రూ. 50 కోట్లతో వారికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇవాళ ప్రజాభవన్?లో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ, ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్లు, బాల భరోసా పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి..దివ్యాంగులను దివ్యాంగులు వివాహం చేసుకుంటే రూ.2 లక్ష ఆర్థిక సాయం అందించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. దివ్యాంగులను ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సయం అందిస్తామని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తామన్నారు. విద్యా, ఉద్యోగాలు, క్రీడల్లో రాణించిన దివ్యాంగులు ఏమాత్రం రాణించిన వారిని ప్రోత్సహించేలా మా ప్రభుత్వం పని చేస్తోందని దివ్యాంగులు ఏ మాత్రం ఆత్మస్థైర్యం కోల్పోవద్దన్నారు.క్రీడల్లో దివ్యాంగులను ప్రోత్సహించాలని పారాలింపిక్స్ లో విజయం సాధించిన అమ్మాయికి ఉద్యోగం ఇచ్చామన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుని దివ్యాంగులు ఎదగాలన్నారు. ఈ ప్రాంతంలో దివ్యాంగులకు సూదిని జైపాల్ రెడ్డి స్ఫూర్తి అన్నారు. వైకల్యం ఉందనే ఆలోచనలను కూడా జైపాల్ రెడ్డి రానివ్వకుండా ఉత్తమ పార్లమెంటేరియన్ గా ఎదిగారన్నారు.డాక్టర్లు కేవలం వైద్య నిపుణులే కాదు.. సమాజానికి దిక్సూచి వంటివారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో శనివారం ఫెలోస్ ఇండియా సదస్సులో భాగంగా ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ (ఐసీఆర్‌టీఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. హైదరా బాద్‌లో ఇలాంటి అంతర్జాతీయ స్థాయి వైద్య సదస్సును నిర్వహించడం గర్వకారణమని చెప్పారు.

# డెడ్‌లైన్ ఇచ్చినా ఖర్చు పెట్టరా?

ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల (జనవరి) 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు.సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలిపోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా? అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ఫైనాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర యువతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ, యువతే దేశానికి అసలైన బలమని ఎక్స్ వేదికగా కొనియాడారు. వివేకానందుని జీవితం యువతలో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని, సేవాభావాన్ని నింపుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. యువతపై అపారమైన నమ్మకాన్ని ఉంచిన స్వామిజీ, క్రమశిక్షణ, ఐక్యతతో దేశం కోసం, మానవత్వం కోసం నిస్వార్థంగా పనిచేయాలని ప్రభోదించారని సీఎం గుర్తుచేశారు.యువత తమ శీలాన్ని నిర్మించుకోవాలని, జ్ఞానాన్ని సముపార్జించాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో యువశక్తిది కీలక పాత్ర అని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలన, సమసమాజ స్థాపనలో యువతీ యువకులు ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , సోషల్ మీడియా వంటి ఆధునిక సాంకేతికతను యువత తమ వ్యక్తిగత, వృత్తిపరమైన ఎదుగుదల కోసం సానుకూలంగా ఉపయోగించుకోవాలని సూచించారు. యువత గమ్యాన్ని నిర్దేశించుకుంటే, ఆ లక్ష్యాలను చేరుకోవడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్స్ వేదిగా ప్రకటించారు.సనాతన ధర్మం గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువతకు ఆదర్శప్రాయుడైన ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. తన ప్రసంగాలతో నవతరానికి దిశానిర్దేశం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆధునిక భారత నిర్మాణం కోసం పరితపించారని, లక్ష్యసాధనలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా గమ్యం చేరే వరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారని తెలిపారు. వివేకానంద స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణానికి కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ రోజు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారు ఎక్స్ వేదికగా సందేశాలు ఇచ్చారు. స్వామి వివేకానంద ఆదర్శాల నుంచే జాతీయ యువజన దినోత్సవానికి ప్రేరణ లభిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. స్వామి వివేకానంద జీవితం భారత యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, సేవాభావాన్ని నింపిందని ఆయన తెలిపారు.యువతపై అపార విశ్వాసం ఉంచిన స్వామి వివేకానంద వ్యక్తిత్వ నిర్మాణం, జ్ఞానార్జన, క్రమశిక్షణ, ఐక్యతతో దేశం, మానవాళి కోసం స్వార్థరహితంగా పనిచేయాలని పిలుపునిచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. దేశానికి యువతే అతి పెద్ద బలమని పేర్కొంటూ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సనాతన ధర్మం గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ, అందరికీ జాతీయ యువజన శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. తన ప్రసంగాలతో వివేకానందుడు నవతరానికి దిశానిర్దేశం చేశారని, ఆధునిక భారత నిర్మాణం కోసం పరితపించారని పేర్కొన్నారు.

# త్వరలోనే పార్టీ సభ్యత్వం, కమిటీలు పూర్తి చేయనున్నాం

వైఎస్సార్‌సీపీ నాయకులతో పుట్టపర్తిలోని పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశంలో మిథున్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పార్టీ టాస్ కఫోర్స్ కమిటీ సభ్యుడు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ఐటీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చల్లా మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, పీఏసీ సభ్యుడు శంకర్‌నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేశ్‌కుమార్‌రెడ్డి, హిందూపురం పార్లమెంటరీ పరిశీలకులు రమేశ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలతో సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం పీవీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి కమిటీలను ఫిబ్రవరి 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ జెండా మోసే ప్రతి ఒక్కరికీ సభ్యత్వం ఇవ్వడంతోపాటు గ్రామ/వార్డు స్థాయి నుంచి కమిటీల్లో లక్షలాది మందికి చోటు కల్పిస్తామని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేసి.. ముందుకు నడిపించే బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు స్థాయి వరకు అనుబంధ విభాగాల్లో కమిటీలు పూర్తి చేయాలన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మిథున్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చాలా ధైర్యంగా ఉండాలని జగనన్న భరోసా ఇచ్చినట్లు తెలియజేశారు. నాయకులందరూ కార్యకర్తలను కాపాడుకోవడమే లక్ష్యంగా పని చేస్తారన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంటు భవనం నిర్మాణాలు చదరపు అడుగు విలువ కంటే అమరావతిలో అధిక ధరలకు నిర్మాణాలు చేపడుతున్నారని మిథున్‌రెడ్డి మండిపడ్డారు. పార్లమెంటు కట్టిన చదరపు అడుగు ధర కంటే రెండింతల అధిక ధరలకు అమరావతిలో నిర్మాణాలు చేపట్టిన విషయంపై వైఎస్సార్‌సీపీ ప్రశ్నిస్తోందన్నారు. అమరావతిలో రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ పేద రైతులకు ప్లాట్లు డెవలప్‌మెంట్ చేసి ఇస్తామని చెప్పి.. ఇప్పటికీ అతీగతీ లేదన్నారు.ఈ విషయంలో ఇటీవల ఓ రైతు తన బాధను తెలియజేసి గుండెపోటుతో మరణించడం బాధాకరమన్నారు. వైఎస్ జగన్ ఎవరినీ వ్యక్తిగతంగా దూషించలేదని, మీడియా సమావేశంలో ఆధారాలతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారని చెప్పారు. వైఎస్ జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేని కూటమి నాయకులు.. వ్యక్తిగత విమర్శలకు దిగుతుండటం వారి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రయోజనాలను పక్కనబెట్టి.. స్వప్రయోజనాల కోసం చంద్రబాబు నీటి పంపకాల విషయంలో సంబంధం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎంపీ మిథున్‌రెడ్డి ధ్వజమెత్తారు. అక్రమ కేసులు, రాజకీయ వేధింపులకు గురి చేయడమే కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఈ వేధింపు చర్యలను తాను కూడా ప్రత్యక్షంగా అనుభవిస్తున్నానన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని, కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్‌సీపీదే విజయమన్నారు. వైఎస్సార్‌సీపీ సంస్థాగత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే కార్యకర్తలకు ఇన్సూరెన్స్, ఐడీ కార్డులు మంజూరు చేస్తామన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని మిథున్‌రెడ్డి సూచించారు. కేవలం ఆర్థిక దోపిడీగా పరిగణించలేమని మోడీ అభిప్రాయపడ్డారు. ఈ ఆలయంపై మహమ్మద్ గజినీ 1026లో తొలిసారి దాడి చేశాడు. అప్పటి నుంచి గత వెయ్యేళ్లలో ఎన్నో దాడులను ఈ ఆలయం తట్టుకొని నిలబడింది.

# పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్

ఈ కేసులో రాష్ట్రం తరఫున బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు న్యాయ బృందాన్ని, ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఈ అంశంపై సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను, కీలకమైన సమాచారాన్ని వెంటనే న్యాయవాదుల బృందానికి అందించాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఇంజినీర్-ఇన్-చీఫ్ నరసింహమూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, న్యాయవాదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఏటా గోదావరి నది నుంచి సుమారు 3000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులో నుంచి కేవలం 200 టీఎంసీల నీటిని మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. దిగువ రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకునే హక్కు గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ అవార్డు ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు.“మేం స్నేహ హస్తం అందిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసేలా కోర్టుకు వెళ్లడం విచారకరం” అని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసిపోతున్న నీటిని కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి వాడుకోవడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇతర రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని, కేవలం మిగులు వరద జలాలను మాత్రమే వినియోగించుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఇప్పటికే ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిం చామని, వారి సూచనల మేరకు మార్పులు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కోసం పిలిచిన టెండర్లు కేవలం ప్రాథమిక సన్నాహక చర్యలు మాత్రమేనని, అన్ని చట్టపరమైన అనుమతులు ొందిన తర్వాతే ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. ఏపీ ప్ర[illegible] గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 అవార్డుకు, అంతర్రాష్ట్ర జల నిబంధనలకు స్పష్ట మైన ఉల్లంఘన అని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల వాదనల మధ్య సుప్రీంకోర్టు విచారణ కీలకంగా మారింది.బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో వ్యాఖ్యాని ంచారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా, ఉంటే ఎవరి నియంత్ర ణలో ఉందనే అనుమానాలు కలుగుతు న్నాయని ఆయన అన్నారు. ఒక శాఖకు మంత్రిగా ఉన్న వ్యక్తికి తెలియకుండానే ఆ శాఖలో కీలక నిర్ణయాలు జరిగిపోవడం, జీవోలు విడుదల కావడం దారుణమని విమర్శించారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు జీవో బయటకు వస్తే, ఆ శాఖ మంత్రి అయిన కోమటిరెడ్డి 'నాకు తెలియదు, నా దగ్గరికి ఫైల్ రాలేదు' అని నిస్సహాయత వ్యక్తం చేయడం ప్రభుత్వంలో పాలన ఏ స్థాయిలో ఉందో చెబుతోందన్నారు. “శాఖ ఒకరిది, పెత్తనం మరొకరిది అన్నట్లుగా ఉంది.

## అత్యాధునిక టెక్నాలజీతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు

నిర్మాణం చేసి నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించడం తెలిసిందే. కేవలం ఆరు రోజుల్లోనే 156 లేన్ కిలోమీటర్లు (అంటే 52 కిలోమీటర్ల స్ట్రెచ్‌లో 3-లేన్ వెడల్పు) నిరంతరంగా పేవింగ్ చేశారు. అందులో ఒక రోజు, జనవరి 6న 24 గంటల్లోనే 28.8 కిలోమీటర్లు పూర్తి చేశారు -- అదే సమయంలో 10,675 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్ వేయడం కూడా ఒక ప్రపంచ రికార్డు.57,500 మెట్రిక్ టన్నుల బిటుమిన్ నిరంతరంగా వేయడం, మరియు మొత్తం 156 లేన్ కి.మీ. పేవింగ్‌తో పాత రికార్డులను మించిపోయారు. ఇవన్నీ ఆధునిక మెషినరీ, భారీ టీమ్ వర్క్‌తో, నాణ్యతలో ఏమాత్రం రాజీ లేకుండా సాధించారు. ఇది ఆరు లేన్ హైవేల్లో జరిగిన అద్భుతం.ఈ పనితీరుపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు కురిపించారు. మన ఇంజినీర్లు, అధికారులు అసాధ్యాన్ని సాధ్యం చేశారని, నూతన సాంకేతికతతో త్వరగా, నాణ్యమైన రోడ్లు నిర్మించడం గొప్ప విషయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ పనులపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ నాలుగు గిన్నిస్ రికార్డులు దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని, నితిన్ గడ్కరీ నాయకత్వంలో ప్రపంచ స్థాయిలో సాధించామని ప్రత్యేకంగా రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్‌ను అభినందించారు. ఈ రోడ్ పూర్తయితే బెంగళూరు-విజయవాడ మధ్య దూరం 100 కిలోమీటర్లు తగ్గి, ప్రయాణ సమయం 12 గంటల నుంచి 8 గంటలకు తగ్గుతుంది. రాయలసీమ, తీర ప్రాంతాలు బాగా కనెక్ట్ అవుతాయి.నేషనల్ హైవేస్ అథరిటీస్ ఆఫ్ ఇండియా, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ అత్యంత అరుదైన ఘనతను సాధించాయి. బెంగళూరు - విజయవాడ హైవే నిర్మాణంలో 4 గిన్నిస్ రికార్డులు నెలకొల్పాయి. ఎన్‌హెచ్ఏఐ, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ఆధ్వర్యంలో 6 రోజుల్లోనే 156 కిలోమీటర్ల రహదారి నిర్మాణం జరిగింది. జనవరి 6న 24 గంటల్లోనే 28.8 కిలోమీటర్ల రహదారి నిర్మాణం జరిగింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. నేషనల్ హైవేస్ అథరిటీస్ ఆఫ్ ఇండియా, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్‌లపై ప్రశంసలు కురిపించారు.ఎన్‌హెచ్ఏఐ, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సాధించిన రికార్డులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. 'మన ఇంజినీర్లు, అధికారులు అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. విజయం సాధించడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు. నూతన సాంకేతికతతో నాణ్యమైన రహదారుల నిర్మాణం జరగడం గొప్ప విషయం. తక్కువ సమయంలో వేగంగా రహదారుల నిర్మాణం పూర్తిచేశారు. నాణ్యత విషయంలో రాజీలేకుండా రోడ్ల నిర్మాణం జరుగుతోంది' అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పనిచేసే వేగం, సామర్థ్యం దేశంలో అందరికీ పరిచయమే. రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థను కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నా. నితిన్ గడ్కరీ నాయకత్వంలో ప్రపంచ స్థాయిలో ఈ రికార్డును సాధించటం గర్వకారణం. 10,655 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్ నిరంతరాయంగా వేస్తూ మరో ప్రపంచ రికార్డు సాధించారు' అని అన్నారు.

## భజన వల్ల మనసు, నాడీవ్యవస్థ ఉత్తేజితమవుతాయి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 12 (అఖండ భూమి న్యూస్);** సామూహికంగా భగవన్నామావళిని లయబద్ధంగా గొంతు కలిపినపుడు మనసు అలౌకిక ఆనందంలో లితేలుతుంది. పదిమందితో కలిసినపుడు తాత్కాలికంగా సమస్యలన్నీ మరచి, భగవంతుని భజించడం వల్ల మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుంది.. అలసటను మరచిపోయి నూతన ఉత్తేజం పొంది ఉత్సాహవంతులు అవుతారు. పాటలకు అనుగుణంగా తాళం వేయడం, పాడే వారితో గొంతు కలిపి, లిభక్తిపారవశ్యంలో ఓలలాడటం ద్వారా మానసికానందంలో మునిగి తేలుతారు.. భజనవల్ల హృదయస్పందన బాగుంటుంది, గుండె పనితీరు మెరుగుపడుతుంది. దురాలోచనలు దూరమై, చైతన్యం పెరుగుతుంది. రెండుచేతులూ కలవడం వల్ల నాడులు ఉత్తేజమవుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది.. క్రమపద్ధతిలో సాగే శృతిలయల వల్ల ఆల్ఫా, తీటా, డెల్టా తరంగాలు విడుదలవుతాయి. శరీరం విశ్రాంతి స్థితిలోకి వెళుతుంది. మనసుకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. చివరగా భగవన్నామం ఉచ్చరించడం అంటే భగవంతునికి ప్రీతికరం, అని భగవంతుని కృపకు పాత్రులవుతాం.

## స్వామి వివేకనంద జయంతి వేడుకలు ఘనం - యువతకు ఆయన బోధనల స్ఫూర్తి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి..



**భువనగిరి జనవరి 12 ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి, నియోజకవర్గం లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పట్టణంలోని వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వామి వివేకానంద బోధనలు ఆయన జీవితం యువతరానికి ఎప్పటికీ ఆదర్శప్రాయామని ఉద్ఘటించారు, వివేకానంద యువతలో స్ఫూర్తిని నింపి వారిని సరైన మార్గంలో నడిపించారు ఆయన సందేశాలు కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తాయి, అని ఎమ్మెల్యే కొనియాడారు. యువత స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తద్వారా సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## కొమ్మిరెడ్డిపల్లిలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**గండీడ్. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివేకానంద విగ్రహానికి గ్రామ పెద్దలు, యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడని, ఆయన చూపిన మార్గంలో నడిస్తే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత విద్యతో పాటు నైతిక విలువలను అలవరుచుకోవాలని సూచించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల సుజాత ఎక్స్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ జంగల్ల భీమయ్య మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి నీరటి రాములు వార్డు సభ్యులు, మెంటే శ్రీనివాసులు నాయకులు మలకాటి వెంకటయ్య బోయిని శ్రీనివాసులు ఆంజనేయులు రవీందర్ శ్రీశైలం గౌడ్ ఆంజనేయులు విజయ్ కుమార్ యువజన సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అచార్యాపూర్‌లో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం



**కోయిలకొండ. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కోయిల్‌కొండ మండలం అచార్యాపూర్ గ్రామంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోయిల్‌కొండ ఎస్ఐ తిప్పాజీ పాల్గొని వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పాల్గొని పోలీస్ శాఖకు సహకారం అందించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

## ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బీజ్జా రాజేందర్‌కు ఘన సన్మానం



**మహబూబ్‌నగర్, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మహబూబ్‌నగర్ పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయంలో సోమవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బీజ్జా రాజేందర్‌ను దళిత బహుజన ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన వృత్తికి న్యాయం చేస్తూ ఫారెస్ట్ యంత్రాంగంతో సమన్వయం పాటించి, ఫారెస్ట్ ప్రాంతాలతో పాటు ప్రజలకు సంబంధించిన ప్రాంతాల పరిరక్షణ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని కోరారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా పనిచేసే అధికారులే ప్రజల విశ్వాసాన్ని పొందగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రతినిధులు, అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా జేఏసీ చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, ఎం.లక్ష్మీనారాయణ, అధ్యక్షులు పాతూరి రమేష్, ప్రధాన కార్యదర్శి రాజధాని అశోక్, పడకంటి యాదగిరి, పట్నం గిరి, కుమ్మరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మహిళ కార్పొరేషన్ చైర్మన్





**ఆలేరు జనవరి 12. (అఖండభూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ మండల పరిధిలోని దుర్గాబాయ్ మహిళ శిశు వికాస కేంద్రంలో ఎంపీహెచ్డబ్లు విద్యార్థులకు సోమవారం నాడు స్టడీ మెటీరియల్, టైలరింగ్ విద్యార్థులకు కుట్టు మిషన్ మెటీరియల్ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ అందజేశారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్యాలయం మేనేజర్ విజయ శ్రీ క్రికెట్ ప్రాంగణ అధికారి ఇంద్ర, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కార్యవర్గం



**కుత్బుల్లాపూర్ జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కమిటీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర నాయకులు శివాజీ, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యూజే హెచ్ 143 నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోల్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్నువాడ వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యెర్రం గుప్తా, కార్యవర్గ సభ్యులు పి శివ, ఎన్ శివ, రవీందర్, ప్రసాద్ గుప్తా, కె ప్రసాద్ తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.

## దేవాలయాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 37వ డివిజన్ సద్దలగుండు ప్రాంతంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ముడా నిధులు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన షెడ్‌ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆలయ నిర్వాహకులు మరియు భక్తులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహబూబ్‌నగర్ నగర ప్రజల శ్రేయస్సు, శాంతి--సమృద్ధుల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలుగా మాత్రమే కాకుండా, సమాజాన్ని ఐక్యంగా నిలిపే సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ, ముడా నిధులతో ఈ షెడ్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ షెడ్ ద్వారా వేసవి మరియు వర్షాకాలాల్లో భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా స్వామివారి దర్శనాలు చేసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. మహబూబ్‌నగర్ నగర అభివృద్ధితో పాటు దేవాలయాల అభివృద్ధికి కూడా తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పంతో ఎస్బీఐ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి రెండు చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం ముడా నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ స్వప్న, నాయకులు సీజే బెనహర్, సామ్యేల్ దాసరి, వెంకటాచారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు పుల్లయ్య, రాములు, రాం కిషన్, శ్రీను, సాయిలు, సత్యనారాయణ, భూపాల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## సేవా కార్యక్రమాల్లో యువత పాత్ర కీలకం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





ఈ నెల 17న ముఖ్యమంత్రి చేత 1200 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మహబూబ్ నగర్. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** సేవా కార్యక్రమాల్లో యువత పాత్ర అత్యంత కీలకమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. విగ్నేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గోవర్ధన్ గౌడ్ సహకారంతో మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని విగ్నేశ్వర కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ ఎన్నికలు త్వరలో జరగనున్నాయని తెలిపారు. మన మున్సిపల్ కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి కి బహుమతిగా ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ఏకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ బిడ్డే ముఖ్యమంత్రి స్థానంలో ఉండటం వల్ల నగర అభివృద్ధికి అవసరమైన నిధులు సులభంగా సమకూరుతున్నాయని, ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి చేత రూ.1200 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగనున్నట్లు ఆయన స్పష్టం చేశారు స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత రక్తదానం చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రక్తదానం చేసిన ప్రతి దాతను ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు భారతదేశ యువతకు స్ఫూర్తినిచ్చిన మహనీయుడు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆచరణలో పెట్టి, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజాభివృద్ధికి దోహదపడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ ఉచిత రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువతతో పాటు కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. నిర్వాహకులు చేసిన ఏర్పాట్లపై పాల్గొన్నవారు సంతృప్తి వ్యక్తం చేస్తూ విగ్నేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అబశ్రీశ్రీఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహర్, సంజీవరెడ్డి, అహ్మద్ ఖాన్, రమేష్ రెడ్డి, గంగిరెడ్డి, టీఎన్జీవో రాజీవ్ రెడ్డి, విగ్నేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఈ నెల 17వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాకు విచ్చేసి, సుమారు 1200 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఐఐఐటి (xxx) కళాశాల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, శాశ్వత తాగునీటి సరఫరా, ఎంవిఎస్ కళాశాల భవన నిర్మాణం వంటి అత్యంత కీలక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమాలు మహబూబ్‌నగర్ జిల్లా విద్యా, మౌలిక వసతుల అభివృద్ధికి మైలురాయిగా నిలవనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లు, భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్ మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదని, సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. సభా ప్రాంగణం, వేదిక ఏర్పాట్లు, రహదారుల అభివృద్ధి, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పారిశుధ్య చర్యలు, భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనతో మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు. సీఎం పర్యటనను విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు సమర్పించగా, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. సమావేశం అనంతరం, ఐఐఐటి కళాశాల నిర్మాణం చేపట్టనున్న చిట్టబోయినపల్లి ప్రాంతాన్ని, అలాగే ముఖ్యమంత్రి సభ నిర్వహించనున్న ఎంవిఎస్ కళాశాల ప్రాంగణాన్ని ఎమ్మెల్యేలు, అధికారులు కలిసి స్థల పరిశీలన చేశారు.

## గృహ జ్యోతి పేదల జీవితాల్లో వెలుగులు నింపే పథకం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్. జనవరి 12. (అఖండ భూమి న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రతీకగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని విద్యుత్తు సౌధ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరఫున లబ్ధిదారులకు ప్రశంసాపత్రం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపిన ఈ పథకాన్ని సార్థకం చేసినందుకు ప్రతి ఒక్క లబ్దిదారుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గృహ జ్యోతి పథకం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గిస్తూ వారి నెలవారీ ఖర్చులను గణనీయంగా తగ్గించిందని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా ఇంటి ఆర్థిక స్థిరత్వం పెరిగిందని, పిల్లల చదువులు, మహిళల గృహ నిర్వహణ, చిన్న వ్యాపారాలకు ఈ పథకం ఎంతో దోహదపడుతోందని వివరించారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి పథకం కేవలం ఒక పథకం మాత్రమే కాదు, సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఇటువంటి సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని భరోసా ఇచ్చారు. లబ్ధిదారులు ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం వల్ల తమకు లభిస్తున్న ఆర్థిక ఊరటపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఇ పి.వి.రమేష్, ఎస్ఇ. బీమా నాయక్, డి.ఇ. లక్ష్మణ్ నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజే బెనహర్, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కుంభకోణంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన పలువురు

**ఆలేరు జనవరి 12. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా చర్చనీయాంశంగా మారిన ధరణి కుంభకోణంలో సూత్రధారులుగా ఉన్న పలువురు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఇటీవల జనగామ జిల్లాలో 8 లక్షల 67 వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా సదర్ స్లాట్ నిర్వాహకులు 13307 రూపాయలు మాత్రమే చెల్లించి, ఎనిమిది లక్షల 55 877 రూపాయలు దారి మళ్లించారు. దీంతో అప్రమత్తమైన జనగామ తహసిల్దార్ పోలీసులకు సమాచారం అందించగా, రంగంలోకి దిగిన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ధరణి ద్వారా ప్రభుత్వానికి 4800 కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా, 48 కోట్ల రూపాయలు దారి మళ్లినట్లు నిర్ధారించి, పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. ఈ విషయం ఇటీవల అన్ని సామాజిక మాధ్యమాలు, దినపత్రికలలో ప్రచారం కావడంతో స్పందించిన అధికారులు అన్ని కోణాలలో దర్యాప్తు జరిపి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని నెట్




సెంటర్ నిర్వాహకులు, యాదగిరిగుట్ట మండలంలోని గౌరయ్య పల్లి గ్రామానికి చెందిన పసునూరి బసవరాజు, రాజపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన జల్ల పాండు లను జనగామ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా వ్యాప్తంగా జోరుగా చర్చ నడుస్తోంది. బేగంపేట గ్రామానికి చెందిన కనకయ్యను సైతం అదుపులోకి తీసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. సదర్ నిర్వాహకులు ఇటీవల యాదగిరిగుట్ట పట్టణంలో ఐదు అంతస్తుల భవనం, హైదరాబాద్, విజయవాడ పట్టణాలలో భారీ ఆస్తులు ఉన్నట్లు నలుగురు ఆరోపిస్తున్నారు. బసవరాజు పితృమూర్తి అశోక్ గ్రామంలో నాటు వైద్యనిగా సాధారణ జీవితం కొనసాగిస్తున్నారు. పాండు సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చి ఇంత పెద్ద మొత్తంలో కుంభకోణం చేయడం పలువురిని విస్మయానికి గురిచేసింది. భూ భారతిలోని లోపాలను ఆసరాగా చేసుకుని 48 కోట్ల రూపాయలను కొల్లగొట్టిన అక్రమార్కులు. జనగామలో తీగ లాగితే రాష్ట్రమంతా కదిలిన డొంక. భూ భారతి పోర్టల్ లోని లోపాలను తమకు అనుకూలంగా మలచుకొని కోట్లల్లో దోపిడి. రంగారెడ్డి, భువనగిరి, జనగామ జిల్లాలో అత్యధికంగా సొమ్ము దారి మళ్లింపు జరిగినట్లు సమాచారం.

## రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్..

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 12 (అఖండ భూమి న్యూస్);** రైతు భరోసాని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ కి మెమోరాండం అందించారు.కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోతీ రామ్ నాయక్ జిల్లా అధ్యక్షులు దొడ్లేమోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి దశరథ్ వారు మాట్లాడుతూ రైతు భరోసా డిసెంబర్ నెలలోనే విడుదల కావాల్సింది ఉండే కానీ జనవరి పూర్తి వరకు కాలయాపన చేస్తా ఉన్నారు రైతులు అధిక వడ్డీతో అప్పులు తెచ్చుకొని అనేక అవస్తాలు పడతున్నారు. కానీ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంక్రాంతి రెండు రోజులు ముందే రైతుబరసన విడుదల చేయాలని మనస్ఫూర్తిగా రైతులు కోరుతున్నారు. లేనిచో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని దిగుతామని రైతు సంఘం కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో మధుసూదన్ గణేష్, నన్యా నాయక్, దేవి సింగ్ నరాన్ నాయక్, బాల వీరయ్య, పోశయ్య, రైతులు పాల్గొన్నారు

## బిబీపేట వాసవి క్లబ్ కు "బెస్ట్ మోటివేటర్ అవార్డు"



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 12 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో జరిగిన కామారెడ్డి రక్తదాతల సమూహ 19వ వార్షిక సమావేశంలో వాసవి క్లబ్ బిబిపేటకు రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గాను బెస్ట్ మోటివేటర్ అవార్డు రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్ , ప్రధాన కార్యదర్శి నీల బాలచంద్రశీ గారు, ఐ వి ఎఫ్ రాష్ట్రీయ అధ్యక్షుడు మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ చేతుల మీదుగా బీబీపేట వాసవి అధ్యక్షులు మురికి శ్రీనివాస్ కార్యదర్శి రెడ్డిశెట్టి శ్రీనివాస్ జోన్ చైర్మన్ తోడుపునూరి నాగభూషణం, మాజీ రీజన్ చైర్మన్ తాటిపల్లి రమేష్ , అర్వపల్లి రమేష్, బాశెట్టి వెంకటేశం పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి లో 90 దరఖాస్తులు



**జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 90 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి ఆయా దరఖాస్తులు అధికారులకు ఇస్తూ పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్ మదన్ మోహన్, సీఈఓ చందర్, ఆర్డీవో వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జెండా ఆవిష్కరణ చేసిన ఎంపీ డీకే అరుణ





**మహబూబ్ నగర్ . జనవరి 12 (అఖండ భూమి న్యూస్) :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని వీరన్నపేట కూడలిలో స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని పవనపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. అనంతరం బ్లడ్ డోనార్స్ కు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాల,ఎంపీ డీకే అరుణ బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు అనంతరం మర్లు డివిజన్ లోని శిశువికాస్ స్కూల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జెండా కర్రా ప్రారంభించి.

# వృద్ధాప్య వితంతు వికలాంగులు ఒంటరి మహిళ కొత్త పెన్షన్లు. తక్షణమే మంజూరు చేయాలి సిపిఐ ( ఎంఎల్) బరేషన్ పార్టీ డిమాండ్

**నందికొట్కూరు జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నాడు గడివేముల మండలం ఎంపీడీవో వాసుదేవ గుప్త గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది అనంతరం సిపిఐ ( ఎంఎల్)పార్టీ. పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు నేటికీ దాదాపు ప్రభుత్వం ఏర్పాటు 18 మాసాలు దాటిన ఒక్క కొత్త పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. సచివాలయాల్లో ఎండిఓ కార్యాలయంలో కలెక్టర్ ఆఫీసులో కూడా కనీసం అర్హులైన లబ్ధిదారులు ఆన్లైన్ చేసుకునే పరిస్థితి లేదన్నారు గతంలో అనేకమంది ఆన్లైన్లో ఉన్న పెన్షన్ మంజూరు కానీ పరిస్థితి ఉందన్నారు అందువల్ల తక్షణమే కొత్త పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి స్థలం లేని




నిరుపేదలందరికీ మూడు సెంట్లు ఇస్తామని ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని చిన్న హామీని అమలు చేయాలన్నారు మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి జి రామ్ జి అనే పేరు పెట్టి ఈరోజు కేంద్ర ప్రభుత్వం 125 రోజులు పని పెంచినట్టు ప్రకటించిన ఎక్కడ కూడా స్పష్టమైనటువంటి పని కల్పించే హక్కు లేదన్నారు పనిరోజులు పెరిగిన కూలి వేతనం తగ్గే పరిస్థితి ఉందన్నారు అందువల్ల పాత విధానాన్ని కొనసాగించి 600 రూపాయలు కూలి 200 రోజులు పని దినాలు కల్పించాలని అదేవిధంగా గ్రామాల్లో ఉపాధి పథకం ద్వారా రైతులకు పొలాలకు వెళ్లే రస్తలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు ప్రభుత్వం స్పందించి ఈ సమస్యను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిన్న శీలన్న గడివేముల మండల కార్యదర్శి అబ్దుల్ సలాం. నందికొట్కూరు మండల కార్యదర్శి కాటేపోగు. సామన్న. నంద్యాల నాయకులు ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ స్థానిక నాయకులు మద్దిలేటి వెంకటస్వామి బండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్లు గెలికారు వెయ్యడం మరిచారు.....సిపిఎం.



**నందికొట్కూరు జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** జూపాడు బంగ్లా మండలం లోని పారుమంచాల గ్రామానికి వెళ్లే రోడు గుంతలు పడడంతో ఆర్ఎంబి అధికారులు రోడ్డు గెలికి వాటిని పూర్తి చేయకపోవడంతో నంద్యాల వైపు వెళ్లే వాహనాలు బస్సులో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సిపిఎం మండల కన్వీనర్ ఎం కర్ణ ఆరోపించారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో పారుమంచాల గ్రామం లోని సమస్యలు పరిష్కారం కొరకు శాఖ పరిధిలో వారు పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు లేక రోడ్లపై మురికి నీరు పై నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెంటనే దళిత కాలనీలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని. ఆర్ అంబి అధికారులు గెలికిన తారు రోడు గుంతలు లేకుండా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తిదారులకు వృద్దా పెన్షన్ మంజూరు చేయాలి



**యర్రగొండపాలెం జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** 50 సంవత్సరాలు నిన్న చేతివృతుదారులకు వృద్ధాప్యం మంజూరు చేయాలని చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కెవి కృష్ణ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యర్రగొండపాలెం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సర్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదరణ పథకం కింద ఎలాంటి సవరణలు లేకుండా బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారు ఉపయోగిస్తున్న షాపులకు 300 యూనిట్ల వరకు కరెంట్ బిల్లు ఉచితంగా ఇవ్వాలని అన్నారు. అర్హులైన చేతి వృధారులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తి దారులకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలమైందని అన్నారు. ఆయన వెంట ఎం.నాగ శంకరాచారి, ఎన్.నాగలింగాచారి ఎం.సత్యనారాయణాచారి, సీపీఐ మండల కార్యదర్శి మన్నే సాంబశివరావు, యోగయ్య, దస్తగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, చిన్నసుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

## రైన్ బో హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ.



**యర్రగొండపాలెం, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నాడు స్వామి వివేకానంద స్వామి జయంతి సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాశాఖాధికారి పి ఆంజనేయులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులు ఎన్ పవన్,ఓ అఖిల,కె బిందు లను అభినందించి బహుమతులు అందజేశారు.ఈ పోటీలో పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## అడవుల్లో అగ్ని ప్రమాదాలు మానవాళి మనుగడకు ముప్పు



**జి.మాడుగుల, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** అడవుల్లో జరిగే అగ్ని ప్రమాదాలు పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తూ, వన్యప్రాణులు-మానవ జీవనానికి తీవ్ర ప్రమాదంగా మారుతున్నాయని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాబురావు అన్నారు. జి.మాడుగుల మండలం, నుర్మతి పంచాయతీ డిప్పలగొందిలో అటవీ అగ్ని ప్రమాదాల నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల వేలాది చెట్లు, వన్యప్రాణులు నశించడమే కాకుండా వర్షపాతం, వాతావరణంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. పొలాలు శుభ్రం చేసే సమయంలో మంటలు అడవిలోకి వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బీడీలు, సిగరెట్ మిగతాలు అడవుల్లో వేయరాదని సూచించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. అడవులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే అగ్ని ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తుల్లో అవగాహన పెంచడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్ ప్రసాద్, దివ్య, గోవింద్ రాజు పాల్గొన్నారు.

## గండీడ్‌లో భేష్‌గా 108/102 అంబులెన్స్ సేవలు






**గండీడ్. జనవరి 12. ( అఖండ భూమి న్యూస్ ) :** గండీడ్ మండలంలో 108, 102 అంబులెన్స్ సేవలు అత్యుత్తమంగా కొనసాగుతున్నాయని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె. రవి తెలిపారు. సోమవారం గండీడ్ మండల కేంద్రంలోని 108/102 అంబులెన్సులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్సుల్లో ఉన్న వివిధ రకాల వైద్య పరికరాల పనితీరు, మందుల లభ్యతను పరిశీలించారు. 108 అంబులెన్సుల ద్వారా ప్రమాద బాధితులు, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహాయం అందిస్తూ సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే 102 అమ్మఒడి అంబులెన్సులను గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షల కోసం వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అనంతరం తల్లి, శిశువులను సురక్షితంగా ఇంటివద్దకు చేర్చడంతో పాటు, ఐదేళ్లలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ కోసం కూడా అమ్మఒడి వాహనాలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108, 102 అంబులెన్స్ సేవల ద్వారా ప్రజలకు నిరంతరం సహాయం అందుతున్నందున ప్రజలందరూ ఈ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సి. ఉదయ్ కుమార్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జానమ్మ, పైలట్ అక్బర్ పాల్గొన్నారు.

## ప్రియాంకా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా



**మహబూబ్ నగర్. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ **(AICC)** ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ సభ్యురాలు ప్రియాంకా గాంధీ జన్మదిన వేడుకలను మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రియాంకా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న సేవలను నాయకులు ఈ సందర్భంగా ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ప్రజాసమస్యలపై పోరాటంలో ప్రియాంకా గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనితా రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, ఎంపీ ప్రవీణ్ కుమార్, అబ్రార్, శ్రీనివాసులు, నిర్మలాదేవి, చందు యాదవ్, శ్రీధర్, బాలస్వామి, ఫయాజ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం

## మడివాల మాచయ్య దేవాలయానికి ముడా నిధులు

## -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన





**మహబూబ్‌నగర్. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** రజకుల కుల గురువు శ్రీ మడివాల మాచయ్య దేవాలయం మరియు షెడ్ నిర్మాణ పనుల కోసం ముడా నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయగా, ఆ పనులకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీ మడివాల మాచయ్య ఆశీస్సులతో మహబూబ్‌నగర్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సీజే బెనహర్, తిరుమల వెంకటేష్, వర్ధ రవి, రమేష్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే రజక సంఘం సభ్యులు పగడం మల్లేష్, ఎల్లంగారి మల్లేష్, ఏనుగొండ నర్సింలుతో పాటు పలువురు నాయకులు, భక్తులు హాజరయ్యారు.

## రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు

యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన

చైతన్యమూర్తి స్వామి వివేకానంద

" పేదల సేవే పరమేశ్వర సేవ."

" దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది ."

" విద్య అంటే కేవలం పుస్తకాలు కాదు ."

" జీవితం నిర్మించే శక్తి.

భయాన్ని వదిలేయండి,

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి.అప్పుడే భారతదేశం మళ్లీప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుంది ."



**గండీడ్. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** రెడిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను గ్రామ యువకులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించడం జరిగింది స్వామి వివేకానంద 163 సంవత్సరాలుగా మనం గుర్తు చేసుకుంటున్నామంటే స్వామి వివేకానంద భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వవిఖ్యాతము చేయటానికి చేసిన కృషి నయా యువభారతాన్ని నిర్మించాలని ఆయన తీసుకున్న సంకల్పమే కారణమని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వయం ప్రకాష్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి ముసలి పారిజాత శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ గాజుల మల్లప్ప , పల్లె మహిపాల్ రెడ్డి , బోయిని కృష్ణ గాజుల అంజయ్య బీస్ కృష్ణారెడ్డి ,పిట్ల నారాయణ, బిస్ మొహన్ రెడ్డి , గ్రామ యువకులు పాల్గొన్నారు

## కొంరెడ్డిపల్లిలో విద్యుత్ సమస్యలపై జిల్లా ఎలక్ట్రికల్ ఎస్ఈకి వినతి




**గండీడ్. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కొంరెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న లో వోల్టేజ్, లూజ్ వైర్లు, రైతులకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ స్తంభాల కొరత వంటి విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మహబూబ్‌నగర్ జిల్లా ఎలక్ట్రికల్ ఎస్ఈని గ్రామ ప్రజాప్రతినిధులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొంగల సుజాత ఆంజనేయులు మాట్లాడుతూ, విద్యుత్ లోపాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలకు కూడా ఆస్కారం ఉందని తెలిపారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జంగళ్ల వెంకట్, డిప్యూటీ సర్పంచ్ జంగళ్ల భీమయ్య, బీఆర్ఎస్ నాయకులు దొంగల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

అఖండ భూమి

మంగళవారం 13-01-2026

## శ్రీ పూజ్య మహర్షి మహేష్ యోగివర్యుల జన్మదిన మహోత్సవమునకు హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి



**కాట్రేనికోన జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కందికుప్ప శివారు మొల్లేటిమొగలో వేద పాఠశాలలో ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం మరియు ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య, మహర్షి వేదిక యూనివర్సిటీ, నెదర్లాండ్స్ సంయుక్త నిర్వహణలో శ్రీ పూజ్య మహర్షి మహేష్ యోగివర్యుల 109 వ జన్మదిన మహోత్సవమునకు అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు లు హాజరయ్యారు. వేద పాఠశాలలోని పరమేశ్వరుని దర్శనం అనంతరం జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనతరం పలువురు ఘనాపాటి లను ఎంపీ హరీష్, ఎమ్మెల్యే బుచ్చిబాబు లు సన్మానించడం జరిగింది.

## లక్ష ప్రమిదల దీపారాధన కరపత్రాన్ని ఆవిష్కరించిన స్పీకర్ అయన్నపాత్రుడు



**నర్సీపట్నం జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** స్థానిక శ్రీ షిరిడీ సాయి ఆలయంలో ఈ నెల 29న నిర్వహించనున్న భీష్మ ఏకాదశి వేడుకలు, 24వ లక్ష ప్రమిదల దీపారాధన మహోత్సవ కరపత్రాన్ని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయన్నపాత్రుడు గారు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జనవరి 29న ఉదయం నుండి బాబా వారికి ప్రత్యేక అభిషేకాలు, అన్నసమారాధన ఉంటాయని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అత్యంత వైభవంగా లక్ష ప్రమిదల దీపారాధన, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొమ్మిరెడ్డిపల్లిలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**గండీడ్. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివేకానంద విగ్రహానికి గ్రామ పెద్దలు, యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడని, ఆయన చూపిన మార్గంలో నడిస్తే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత విద్యతో పాటు నైతిక విలువలను అలవరుచుకోవాలని సూచించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల సుజాత ఎక్స్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ జంగ్ల భీమయ్య మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి నీరటి రాములు వార్డు సభ్యులు, మెంటె శ్రీనివాసులు కుమ్మరి వెంకటయ్య బోయిని శ్రీనివాసులు ఆంజనేయులు రవీందర్ శ్రీశైలం గౌడ్ ఆంజనేయులు విజయ్ కుమార్ యువజన సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అచార్యాపూర్‌లో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం



**కోయిల్‌కొండ. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కోయిల్‌కొండ మండలం అచార్యాపూర్ గ్రామంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోయిల్‌కొండ ఎస్ఐ తిప్పాజీ పాల్గొని వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పాల్గొని పోలీస్ శాఖకు సహకారం అందించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

## ఘనంగా శ్రీ స్వామి వివేకానంద 164 జయంతి వేడుకలు



**భద్రాచలం, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండల ఆర్టీవో కార్యాలయం ప్రాంగణంలో స్వామి వివేకానంద 164 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం బ్రేక్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జనవరి12న భారతదేశంలో స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా ఘనంగా కారుపుకుంటారని దేశవ్యాప్తంగా పాఠశాలలు,కళాశాలలో యువజన సంఘాలు ఆయన జీవితం బోధనలు స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి,సేవాభావంగా కార్యక్రమాలు నిర్వహిస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మారుతి కాలేజ్ ఛైర్మన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ... 'కెరటం నాకు ఆదర్శం... లేచి పడుతున్నందుకు కాదు...పడినా లేస్తున్నందుకు' 'ప్రయత్నం చేసి ఓడిపోగానీ... ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు' 'లక్ష్యం కోసం అలుపెరగక శ్రమిస్తుంటే...నేడు కాకపోయినా రేపైనా విజయం సాధ్యమవుతుంది లాంటి వివేకానందుని బోధనలు నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు.అలాగే విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య,బీజేపీ నాయకులు కుంజా ధర్మ,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి;జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో పాత రాజంపేట సరంపల్లె గ్రామాలలో సోమవారం నాడు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు సిసి రోడ్డు పనులు కు శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అన్నారు ఆరో వార్డు కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్నాడని ఆయనను అభినందించారు రవికుమార్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ ఇలా నుండి కాంగ్రెస్ పార్టీలో 30 మంది చేరారు పార్టీలో చేరిన వారు కొత్తూరు పెద్ద నరసయ్య మామిండ్ల మారుతి ముల్కరాజు గుడిసె ప్రవీణ్ పోలు నరేష్ పోలు నర్సింలు ముల్క సుదర్శన్ గొడుగు సుధాకర్ గొడుగు నర్సింలు సాకలి రాజయ్య మామిళ్ల రవి గుడిసె దశరథ్ అల్వాల ప్రవీణ్ మామిండ్ల శ్రీనివాస్ తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు చేరారు వీరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ కు సన్మానం

–సన్మానించిన సంగీత ఖాందేష్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఆర్మూర్ కు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ సంగీత ఖాన్దేష్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మానకొండూర్ సంధ్య, నాయకులు ఖాన్దేశ్ సత్యం లు పట్టు శాలువాతో సన్మానించారు. వీరి వెంట నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా ప్రారంభమైన 'సంక్రాంతి కబడ్డీ' పోటీలు

– క్రీడలను ప్రారంభించిన కౌన్సిలర్ చింతకాయల రాజేష్

– రుత్తల లచ్చపాత్రుడు జ్ఞాపకార్థం మండల స్థాయి పోటీల నిర్వహణ





**నర్సీపట్నం జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా నర్సీపట్నంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. స్థానిక వెలమవీధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, కీ.శే. రుత్తల లచ్చపాత్రుడు గారి జ్ఞాపకార్థం ఈ పోటీలను ఏర్పాటు చేశారు. స్థానిక పోలీస్ బ్యారెక్స్ మైదానంలో ఏర్పాటు చేసిన ఈ క్రీడా వేడుకను కౌన్సిలర్ చింతకాయల రాజేష్ జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి టాస్ వేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ నెల 12 నుండి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ కబడ్డీ పోటీలు జరుగుతాయని తెలిపారు ఈ పోటీలలో 22 జట్లు తలబడునున్నట్లు తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు తోపాటు కొయ్యూరు, రోలుగుంట, రవికమతం మండలాల నుండి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. విజేతలకు ప్రోత్సాహకరంగా భారీ నగదు బహుమతులను ప్రకటించారు:

ప్రథమ బహుమతి: రూ. 20,000/-ద్వితీయ బహుమతి: రూ. 15,000/-

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు కమిటీ స్పష్టం చేసింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పట్టణ సీఐ గఫూర్, టిడిపి నాయకులు స్థానిక కౌన్సిలర్లు, వెలమవీధి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, క్రీడాకారులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం



ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐవీఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఐవిఎఫ్ నిరంతరం పాటుపడుతుందని వైశ్యుల కోసమే కాకుండా,సమాజ హితం కోసం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎర్రం చంద్రశేఖర్,దొంతి సుధాకర్,కస్వ వెంకటేష్ లను కామారెడ్డి జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిలువేరి మారుతికి అవకాశం కల్పించడం జరిగిందని తెలియజేశారు,అధిక సంఖ్యలో సంఖ్యలో ఆర్యవైశ్యులు ఐవిఎఫ్ లో బాధ్యతలు చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఐవిఎఫ్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ప్రిలిమ్స్ పాస్ అయిన వైశ్య అభ్యర్థులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం, రక్తదానం,అన్నదానం,పేదలకు ఆర్థిక సహకారం,ఆడపిల్లల పెళ్ళిళ్లకు పుస్తే మెట్టల పంపిణీ,పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కామారెడ్డి జిల్లాలో రానున్న రోజుల్లో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని అన్నారు కామారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా బుక్క రజని, చిలువేరి శ్రీదేవి,గజవాడ అన్నపూర్ణ, యువజన విభాగం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ఎర్రం ఈశ్వర్,కౌడ ప్రవీణ్,దొంతి నిఖిల్,జిల్లా ఆధ్యాత్మిక కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోశాధికారులుగా ఎల్లంకి సుదర్శన్ ఎర్రం విజయ్ కుమార్ పదిర కాశీనాథం,ఉపాధ్యక్షులు,సంయుక్త కార్యదర్శి, యువజన విభాగం మహిళా విభాగం కమిటీలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, కోశాధికారి కొడిపాక నారాయణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్,ప్రధాన కార్యదర్శి రొంపల్లి సంతోష్,కోశాధికారి నరేష్, మహిళా విభాగం నాయకురాలు ఉప్పల స్వప్న,చందా భాగ్యలక్ష్మి, లంకెలపల్లి మంజుల,రాష్ట్ర నాయకులు కటకం శ్రీనివాస్,చింతల రజనీకాంత్,సంబు పాండయ్య, ఉప్పల నర్సింలు,నేత శ్రీనివాస్ లు, రామకృష్ణ,యువజన విభాగం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగితే విజయాలు సొంతం వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** స్వామి వివేకానందుడి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకుని స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ. స్వామి వివేకానంద జయంతిని యువతలో స్ఫూర్తి నింపే ఉద్దేశంతో 1985 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది జనవరి 12న జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. నేటి యువత తమలో ఉన్న ప్రతిభను సరిగా గుర్తించుకోలేక కొంతమంది చెడు మార్గాల వైపు అడుగులు వేస్తూ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ధోరణి వల్ల సమాజానికి చేటు కలగడమే కాకుండా తల్లిదండ్రులకు మానసిక క్షోభ మిగులుతుందన్నారు. ప్రతి మనిషిలో మంచి, చెడు రెండూ ఉంటాయని, కుళ్ళిపోయిన ఆహారాన్ని ఎలా త్యజిస్తామో, అదే విధంగా మనలోని చెడు భావనలను విడనాడి మంచి మార్గంలో నడవాలని యువత కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. అలా చేస్తే సమాజంలో గౌరవం పొందడమే కాకుండా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చినవారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మార్కెట్ డైరెక్టర్ వుప్పల సత్యనారాయణ, అడ్త్ అసోసియేషన్ అధ్యక్షుడు తూడి విద్యా సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు నాగరాజు, గడ్డం వెంకన్న, పందిరి మల్లేష్ గౌడ్, కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ, ముత్యాల కిషన్, చాగంటి అయ్యన్న, మార్కెట్ కార్యాలయ సూపర్‌వైజర్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రపంచ నలుమూలల తెలియజేసిన మహనీయుడు స్వామి వివేకానంద



యువత స్వామి వివేకానందను స్ఫూర్తి గా తీసుకొని ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి.

స్వామి వివేకనంద జన్మ దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు అర్పించిన.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనియడారు. సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో జిల్లా యువజన సర్వీసులు ఙ క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

"లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి" అన్న వివేకానందుని పిలుపు నేటి తరం యువతకు దిక్సూచి అని కొనియాడారు. విదేశాల్లో సైతం భారత దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన ఆయన ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. తక్కువ వయస్సు లోనే ఎక్కువ విజయాలు సాధించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన స్వామి వివేకానంద ఆలోచనలకు అనుగుణంగా వారు చూపిన మార్గాలలో నడుస్తూ యువత చదువు, క్రీడలు, ఐ టి, సైన్స్ ఙ టెక్నాలజీ, ఏ ఐ లాంటి ఆసక్తి ఉన్న రంగాలలో వినూత్నంగా ఆలోచించి దృఢ సంకల్పం తో ముందుకు వెళ్తు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

**నీది, నాది అని కాకుండా**

సమాజం గురించి అలోచించి సమస్యలను పరిష్కరించే ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద స్ఫూర్తి గా తీసుకున్న వారందరు యువతే అని అన్నారు. భారత దేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కల్గిన దేశం అని, ఆర్థిక వ్యవస్థ లో 4వ స్థానంకు చేరుకుందని నైపుణ్యాలను పెంపొదించుకుంటూ సామర్థ్యలను పెంచుకొని, మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తే సమాజంలో గుర్తింపు దక్కటంతో పాటు మన ఊరు, మండలం, జిల్లా, రాష్ట్రము, దేశం లను అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. జిల్లా ఎస్పి కే నరసింహ మాట్లాడుతూ స్వామి వివేకానంద జన్మ దినోత్సవంను జాతీయ యువజన దినోత్సవ గా జరపటం సంతోషమని, అతి చిన్న వయసులోనే భారతదేశ ఔనత్యాన్ని విదేశాలకు తెలియజేసిన మహోన్నతమైన వ్యక్తి అని, భారతదేశంలో 60 శాతం నికి పైగా యువతే ఉన్నారని,యువత భారతదేశానికి గొప్ప వనరులు అని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దితే భారతదేశం ప్రపంచ దేశాల్లో మొదటి స్థానానికి చేరుకుంటుందని అన్నారు. యువత మత్తు కోసం మాదకద్రవ్యాల వైపు ,ఈజీ మనీ కోసం సైబర్ క్రైమ్ వైపు వెళ్లకుండా యువత స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, నేర రహిత సూర్యాపేట గా తీర్చిదిద్దేందుకు యువత అందరూ కలిసి రావాలని కోరారు.అనంతరం స్వామి వివేకానంద దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన,వ్యక్తిత్వం, క్విజ్ పోటీలలో ప్రతిభ చూపెట్టిన వారికి కలెక్టర్, ఎస్పి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకట్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య,మాజీ మన్సిపల్ చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, అన్నపూర్ణ, వివేకానంద ఉత్సవ కమిటీ చైర్మన్ నాగార్జున, కార్యదర్శి ప్రభాకర్, సభ్యులు, పుర ప్రముఖులు, యువత,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వీరనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలి

ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందించిన ఆలయ కమిటీ సభ్యులు....



**ఆలేరు జనవరి 12. అఖండ భూమిని న్యూస్ (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గ్రామంలో కల శ్రీ చండీకా సోమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ లక్ష్మీ వీరనారాయణ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ వారికి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తేరాల నరసింహులు, సభ్యులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, భీమగోని సంతోష్ గౌడ్, అనుముల అంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**సూర్యాపేట, జనవరి 12, (అఖండ భూమి న్యూస్):** క్రీడలు శరీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బిజెపి జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జె ఎస్ స్పోర్ట్స్ బాక్స్ క్రికెట్ స్టేడియం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. చిన్నతనం నుంచి క్రీడాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, క్రీడ పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమిలో పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రికెట్ స్టేడియాన్ని సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని ఈ స్టేడియంలో రెండు గంటలకు ఉదయం 900 రూపాయలు, నైట్ 1100 అని, మూడు గంటలకు ఉదయం 1300 రూపాయలు నైట్ 1600 అని ఈ అవకాశాన్ని సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మధు గౌడ్, సలిగంటి నాగయ్య, సలిగంటి ఉప్పలయ్య, నిమనగోటి వెంకట్, రవీందర్, సత్యం, నరేష్, మధు, సత్యం, పోలగాని ఉపేందర్, ఖమ్మంపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 13-01-2026

# టిపిటిఎల్ఎఫ్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

విద్యారంగ అభివృద్ధికి ప్రైవేటు ఉపాధ్యాయుల సేవలు మరింత విస్తరించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**సూర్యాపేట, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** విద్యారంగ అభివృద్ధిలో ప్రైవేటు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలు భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ముద్రించిన క్యాలెండర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు కూడా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పరిమిత వసతులు, ఎన్నో సవాళ్ల మధ్య కూడా ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ విద్యారంగానికి విశేష సేవలు చేస్తున్నారని ప్రశంసించారు. నేటి విద్య కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ బోధనా పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. టెక్నాలజీ ఆధారిత బోధనతో విద్యార్థుల అవగాహన, ఆలోచనా శక్తి మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిటిఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జే. నరసింహారావు మాట్లాడుతూ, ప్రైవేటు ఉపాధ్యాయుల హక్కులు, సమస్యలు, గౌరవం కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ క్యాలెండర్ ద్వారా ఉపాధ్యాయుల్లో ఐక్యత, సంఘబలం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎం. సోమరాజ్, గోపాల్ దాస్, శ్రీరాములు, టిపిటిఎల్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్, కారంగుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదాస్ కృష్ణ, కోశాధికారి డి. నాగమణి, సహాయ కార్యదర్శులు జి. రమేష్ రాజశేఖర్, కీత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 23న టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా మహాసభ

-కరపత్రం ఆవిష్కరించిన అడ్ హక్ కమిటీ

-మహాసభ ను విజయవంతం చేయాలని పిలుపు



**సూర్యాపేట, జనవరి 12(అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా 4వ మహాసభ ఈనెల 23న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున జరుగుతుందని ఫెడరేషన్ జిల్లా అడ్ హక్ కమిటీ నాయకులు ప్రకటించారు. ఈ మహాసభ కు సంబంధించిన కరపత్రాన్ని కమిటీ నేతలు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘం మహాసభలు జరుగుతున్నాయని, అందులో భాగంగా 23న సూర్యాపేట జిల్లా మహాసభ జరుపుతున్నామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా...జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్నది కేవలం తమ సంఘమే అని, సమస్యలపై త్వరలో రాష్ట్రవ్యాప్తంగా కార్యాచరణ ఉంటుందని అన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలైన అక్రిడిటేషన్లు, ఇండ్లు,ఇండ్ల స్థఅబశ్రీశ్రీలాల, హెల్త్ కార్డులు, పెన్షన్, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, ఉచిత బస్ పాస్ తదితర డిమాండ్ల సాధన కు టీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని వారన్నారు. ఫెడరేషన్ చేస్తున్న పోరాటాలకు జిల్లాలోని జర్నలిస్టులంతా కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పాల్వాయి జానయ్య, కో కన్వీనర్లు ముషం హరిప్రసాద్, లింగాల సాయిబాబా, నందిపాటి సైదులు, శ్రీరామల కృష్ణ, తాందార్ పల్లి శ్రీనివాస్, గుడపూరి ప్రభాకర్, పాల్వాయి అజయ్, పి. సతీష్, ఎస్. సైదులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. సోమవారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి, కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు. షబ్బీర్ అలీ ఈరోజు 6వవార్డు (సరంపల్లి పాత రాజంపేట) లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులు ప్రారంభించారు అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామని అభివృద్ధిలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిసి రోడ్లు డ్రైనేజీలు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ మేము చేసిన అభివృద్ధిని చూపిస్తూనే ప్రజల ముందుకు వస్తున్నాం. విద్వేష ప్రసంగాలు ఎవరి కడుపు నింపవు, అవి మనుషుల మధ్య దూరాన్ని మాత్రమే పెంచుతాయి. రెచ్చగొట్టే మాటలకు మోసపోకుండా, అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి. అభివృద్ధి మా అజెండా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం. మేము చేసిన పనులను చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నాం. మతాల మధ్య విద్వేషాలు సృష్టించే వారికి ఓటుతో బుద్ధి చెప్పి, వారిని ఇంటి వద్దే కూర్చోబెట్టాలి. సమస్యలను పరిష్కరించే వారికే అండగా ఉండండి. ప్రజల కష్టసుఖాల్లో తోడుంటూ, నిత్యం అందుబాటులో ఉండే కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలపండి. కామారెడ్డి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను వేగవంతం చేస్తోంది అని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్సిసి ఆధ్వర్యంలో జాతీయ దినోత్సవ వేడుకలు






**ఆలేరు జనవరి 12. (అఖండభూమి న్యూస్):** జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల నుండి వివేకానంద విగ్రహ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అంతరం వివేకానంద స్మారక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ వివేకనంద అంటేనే యువతకు ఆదర్శమని అన్నారు. యువకులు వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశ మళ్లీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ప్రముఖులు వివేకానంద స్వామి అని గుర్తు చేశారు. అతని వాగ్దాటికి ముద్దులైన అమెరికా ప్రజానికం ఆయనకు బ్రహ్మరథం పట్టారని చెప్పారు. ఎంతోమంది ఆయనకు శిష్యులుగా మారారని వివరించారు. నీ జయంతి సందర్భంగా యువతరం ఒక సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. వారు తీసుకునే సంకల్పం ఒక గొప్ప లక్ష్యంగా ఉండాలని అన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదని సూచించారు. అపజయాలు ఎన్నొచ్చినా విజయం సాధించేవరకు విశ్రమించకుండా, ముందుకు సాగాలని కోరారు. వివేకానంద చిన్న సందేశం అదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి నరేంద్ర స్వామి, ఎన్సిసి క్యాడెట్లు వినయ్, శ్రీరామ్, భరత్, మనోజ్, శ్రీకాంత్, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ -- ఎలైవ్ కరపత్రం ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్



సకాలంలో స్పందిస్తే 'రహదారి హీరో'గా గుర్తింపు -- నగదు ప్రోత్సాహం

**సూర్యాపేట, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించిన 'అరైవ్ -- ఎలైవ్ణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లి రోడ్డు భద్రత పట్ల చైతన్యం కల్పిస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవిలతో కలిసి అరైవ్ -- ఎలైవ్ అవగాహన కరపత్రాన్ని ఎస్పీ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులు, పౌరులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రత, రోడ్డు నియమ నిబంధనలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో పౌరులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రమాద ప్రాంతంలో ఉన్నవారు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి, పోలీసులకు, అంబులెన్స్‌కు సమాచారం అందించాలి,క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి తరలించాలని పిలుపునిచ్చారు. ఇలా స్పందించి ప్రాణాలు కాపాడిన వారిని 'రహదారి హీరో'గా గుర్తించి నగదు ప్రోత్సాహం అందిస్తామని ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించిన ఎస్పీ, అరైవ్ -- ఎలైవ్ కార్యక్రమం ఉద్దేశ్యం, లక్ష్యాలను వివరించారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ప్రతి కాలనీకి, ప్రతి గల్లీకి, ప్రతి గ్రామానికి, ప్రతి విద్యార్థి, ప్రతి పౌరునికి చేరేలా పోలీసులు పనిచేయాలని ఆదేశించారు. సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీ కేంద్రాల్లో వార్డుల వారీగా రోడ్డు భద్రత కమిటీలు, మండల పరిధిలో గ్రామాల వారీగా రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక్కరి ప్రాణం కూడా పోకుండా చూడటమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు,ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కబ్జా యత్నంపై ఎమ్మెల్యే పైడి కి ఫిర్యాదు

-నందీశ్వర కాలనీ పెర్కిట్ కుక్కల గుట్ట వద్ద..

-రోడ్డుపై రాళ్లు, కంకర వేసి రోడ్డును మూసివేసి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధి పెర్కిట్ కుక్కల గుట్ట వద్దగల నందీశ్వర కాలనీలో జాపు భూమన్న అనే వ్యక్తి 33 ఫీట్ల రోడ్డున ఆక్రమించి ఇంటి నిర్మాణానికి యత్నిస్తున్నాడని కాలనీవాసులు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ శ్రావణి లతో సమీక్ష జరుగుతుండగా సోమవారం కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి ఫిర్యాదు చేశారు. పెర్కిట్ లోని నందీశ్వర కాలనీలో సర్వేనెంబర్ 480/2ఈ లో ప్లాట్ నెంబర్ 2 పక్కన 33 ఫీట్ల రోడ్డు ఉంది. ఈ రోడ్డును కబ్జా చేసుకుని భూమన్న అనే వ్యక్తి ఇంటి నిర్మాణానికి యత్నిస్తున్నాడని చెప్పారు. దారిపై పెద్ద పెద్ద బండరాళ్లు వేసి మట్టితో రోడ్డును మూసివేయడంతో రాకపోకలు నిలిచిపోయాయని చెప్పారు. బండరాళ్లు వేసి మట్టితో మూసివేసిన రోడ్డును తిరిగి పునరుద్ధరించాలని వారు కోరారు. కాలనీలోని మురికి కాలువలు మట్టితో పూడుకొని పోయినందున పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించాలన్నారు. అదేవిధంగా కాలనీలో వీధి స్తంభాలు లేకపోవడంతో చీకటిమయంగా ఉన్నందున విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి 33 ఫీట్ల రోడ్డు కబ్జా కాకుండా చూడాలని, బండరాళ్లు మట్టితో మూసి ఉంచిన రోడ్డును పునరుద్ధరించాలని కమిషనర్ శ్రావణికి ఆదేశించారు. రోడ్డు స్థలాన్ని కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో మున్సిపల్ డిఈ భరత్ ఉన్నారు.

# పోరాటాలు,ఉద్యమాల ఫలితంగానే జానాధారణ పొందుతున్న సిపిఐ

- పేదల కష్టాలు, కన్నీళ్లు గుర్తించేది ఎర్ర జెండానే
- సీపీఐ శత వసంతాల ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా




**అశ్వాపురం, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండల సిపిఐ కార్యాలయంలో ఎడెల్లి కమలాకర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల కష్టాలు,కన్నీళు గుర్తించేది ఎర్ర జెండానే పోరాటాలు,ఉద్యమాల ఫలితంగానే సిపిఐ జానాధారణ పొందుతుందని అన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కరంకోసం కృషి చేయాలన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు.నూరేళ్ల ఈ చరిత్రలో అలుపెరుగని పోరాటాలు చేసి అనునిత్యం ప్రజల గుండెల్లో ఉన్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదిని పోరాటాల కిల్లగా పేరు ఉన్నటువంటి ఈ గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూనిస్టు పార్టీ నూరు వసంతాల ముగింపు సభ జరుగుతుందని ఈ సభకు వేలాదిగా గ్రామ గ్రామాన నుంచి వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,ఏఐటీయూసీ మండలం అధ్యక్షులు రాయపూడి రాజేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మేలపురం సురేందర్ రెడ్డి,ముత్తబోయిన వెంకటేశ్వర్లు,పగిడిపల్లి జంపయ్య,దంతాల జగదీష్, కమటం వీరన్న,ఎడెల్లి కమలాకర్, బండ్ల తిరుపతయ్య, కంచర్ల రవి, కల్లూరు నరసింహారావు,ఇరుగు శ్రీకాంత్, చిలుకాని శ్రీనివాస్, మద్రి నాగరాజు,దండి నాగేష్, మిత్తుల జి ఆర్,సబ్కా అజయ్,బడేటి ప్రవీణ్, ముత్తబోయిన వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్లను సన్మానించిన బిక్షమయ్య...



**ఆలేరు జనవరి 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని తిరుమలగిరి, మునిరాబాద్ సర్పంచులు చందర్ నాయక్, కుమార్ నాయక్, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులను సోమవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు...

# ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి పనులకు శ్రీకారం

- వార్డుల అభివృద్ధితోనే గ్రామాభివృద్ధి సాధ్యం
- బూర్గంపాడు గ్రామ సర్పంచ్ మందా నాగరాజు

**బూర్గంపాడు, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రజల అభీష్టం మేరకే బూర్గంపాడు గ్రామ పం చాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు బూర్గంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు అన్నారు.సోమవా రం పంచాయతీ పరిధిలోని రామాలయం పరి ధిలోని వార్డులో అభివృద్ధి పనులను ప్రారం భించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మందా నా గరాజు మాట్లాడుతూ... పంచాయితీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించ బడినప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆయన అన్నారు.తద్వారా గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుందని ఆ యన పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తామని ఆయన తెలిపారు.ప్రతి వార్డుల్లో ప్రతి సోమవారం నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు పాలకమండలి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో ఈ పంచాయతీని అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుండె వెంకన్న,పాలక మండల సభ్యులు రామకృష్ణ,కేసుపాక ప్రవళిక,కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ కన్వీనర్ బర్ల నాగమణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్ కుమార్,పాషా,పుట్టి లక్ష్మీనారాయణ గ్రామపంచాయతీ సి బ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి పట్టణంలో జర్నలిస్టుల నిరసన



**బెల్లంపల్లి జనవరి 12(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్.టివి న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ అందుగుల రమేష్ ను ఇటీవల ఎమ్మెల్యే గడ్డం వినోద్ అనుచరుడు మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించినందుకు నిరసనగా సోమవారం బెల్లంపల్లి నియోజకవర్గ జర్నలిస్టులందరూ కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నల్ల బ్యార్జిలతో నిరసన చేపట్టి ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ప్రజాస్వామ్యబద్దంగా వార్త వచ్చినప్పుడు దానిని ప్రజాస్వామ్య పద్దతిలో న్యాయపరంగా ఎదుర్కోవాలి కానీ,ఇలా వ్యక్తిగతంగా దూషణలకు దిగడం సరికాదని జర్నలిస్ట్ సంఘాలు అన్నాయి.దూషణలకు పాల్పడడం సరికాదని జర్నలిస్టులు సంఘాలు ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది.దీనికి ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరిస్తానని అలాంటివి మరోసారి పనరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు...

# భారత రాష్ట్ర సమితి లోకి చేరికలు





**మహబూబ్ నగర్. జనవరి 12. (అఖండ భూమి న్యూస్ ) :** మహబూబ్ నగర్ మండల పరిధిలోని మచన్పల్లి గ్రామం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామా ఉపాధ్యక్షులు హరికృష్ణ, నాయకులు బోయ కృష్ణయ్య, శ్రీధర్ రెడ్డి, యాదయ్య తదితరులు భారత రాష్ట్ర సమితిలో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వారికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీ మాజీ అధ్యక్షులు ముత్యాల ప్రకాష్ కుమారుడు ప్రవీణ్ కుమార్ భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈయన తో పాటు రాము, సంజీవ్, నందు ప్రసాద్, జయంత్ లు పార్టీలో చేరారు. వీరిని మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆలా వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్ లు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహబూబ్ నగర్ మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితిలోకి చేరారు. బాలనర్సయ్య, శరత్, సహదేవ్, రాజేశ్వర్ గౌడ్, నారాయణ చారి తదితరులు పార్టీలో చేరారు.

# సంక్రాంతి సెలవుల సందర్భంగా ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టిన బాలానగర్ పోలీసులు



**మహబూబ్ నగర్. జనవరి 12. (అఖండ భూమి న్యూస్ ) :** సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరం నుండి మరియు ఇతర జిల్లాల నుండి తమ సొంత గ్రామాలకు ప్రయాణిస్తున్న ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలానగర్ ఎస్సై లెనిన్ మరియు వారి సిబ్బంది, బాలానగర్ పట్టణంలో నేషనల్ హైవే--44 పై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఫ్లైఓవర్ పనుల కారణంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాలానగర్ ఎస్సై మరియు బాలానగర్ సిబ్బంది అందరూ అక్కడే మోహరించి వాహనాలను సజావుగా మళ్లిస్తూ ట్రాఫిక్‌ను నియంత్రించారు. దీంతో పండుగ నిమిత్తం సొంత గ్రామాలకు వెళ్తున్న ప్రయాణికులు ఎలాంటి ఆలస్యం లేకుండా తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజల సౌకర్యం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, పండుగ కాలంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఘనంగా వివేకానంద స్వామి జయంతి వేడుకలు

అతిథిగా.... ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని...



**నందికొట్కూరు జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు పట్టణంవివేకానంద స్వామి సర్కిల్ (రాజువిహార్)లో వివేకానంద స్వామి జయంతి సందర్భంగా ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి.నాగముని అతిథిగా పాల్గొని వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి వివేకానంద స్వామి చేసిన సేవలు గురించి తెలియజేయడం జరిగినది.వివేకానంద స్వామి స్మరించుకుంటూ ఆయన యొక్క సిద్ధాంతాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, ఉమాపతి, నవీన్,చంద్రశేఖర్, హరికృష్ణ, పి ఎస్ రత్నం, తదితరులు పాల్గొని వివేకానంద స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా చేసుకోవడం జరిగింది

అఖండ భూమి

మంగళవారం 13-01-2026

# తప్పుడు ఓటర్ లిస్ట్ కు నిరసనగా మున్సిపల్ ముట్టడికి బిజెపి యత్నం, అడ్డుకున్న పోలీసులు..!





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 12 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఓటర్ లిస్టులలో తప్పుడు పేర్లు నమోదు చేశారని వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత పాలకవర్గం నేతలు తమకు అనుకూలమైన ఓటర్ల పేర్లు నమోదు చేశారని ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు గతంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పుడు ఓట్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాల్సి ఉండగా ఇప్పటివరకు తొలగించలేదని బిజెపి నాయకులు ఆరోపించారు. తప్పుడు ఓటర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ముట్టడికి యత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన బిజెపి నాయకులు వినలేదు. ఓటర్ లిస్టులో తప్పుడు పేర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. 49 వార్డులలో ఓటర్ లిస్టులలో తప్పుడు ఓటర్లను నమోదు చేశారని బిజెపి నాయకులు ఆరోపించారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. తప్పుడు ఓటర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీపుల్, పట్టణ బిజెపి అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, వెంకట్, కుంట లక్ష్మారెడ్డి, రజనీకాంత్, రాజు పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టుబడింది 12 గ్రాములా -రెండు కిలోలా

-మిగతా 800 గ్రాములు ఏమైనట్టు..?

-ఇందుకేనా గంజాయి కేసు నీరుగార్చింది..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఈనెల 8న పెర్కిట్ లో పట్టుబడ్డ గంజాయి 1200 గ్రాములను ఎక్సైజ్ శాఖ పోలీసులు చెప్పారు. సోమవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఎక్సైజ్ సీఐ రంజిత్ రావు ఫోన్లో మాట్లాడారు. గంజాయి ఏమైనా పట్టుబడిందా, ఎంత గంజాయి పట్టుబడిందని నిలదీయడంతో రెండు కిలోల గంజాయి పట్టుబడినట్టు ఎక్సైజ్ సీఐ చెప్పారు. మిగతా 800 గ్రాముల గంజాయిఏమైనట్టు, పోలీసులు ఎందుకు గోప్యంగా ఉంచారు. ఎక్సైజ్ సిఐ సమాధానం తో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నలుగురు ముద్దాయిలను ఎందుకు హడావిడిగా రిమాండ్ చేశారు. గంజాయి పట్టుబడ్డ విషయం ప్రెస్ మీట్ పెట్టి వివరాలు చెప్పాల్సిన బాధ్యత సిఐ రంజిత్ రావుకు ఉన్న, గోప్యంగా ఎందుకు ఉంచారు. ఇంతవరకు వివరాలను ఎందుకు వెల్లడించడం లేదు. ఫోన్ చేసిన లిఫ్ట్ చేయరు, మాట్లాడరు, కాల్ బ్యాక్ చేయరు. నా స్టైలే వేరు అన్నట్టు ప్రవర్తన.

**ఎక్సైజ్ జిల్లా అధికారులు విచారణ జరిపించాలి**

పట్టుబడ్డ గంజాయి 1200 గ్రాములేనా, 2 కిలోల అన్న విషయంపై జిల్లా ఎక్సైజ్ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డిలు పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని అప్పుడే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# యువత మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి

సర్పంచ్ లక్ష్మి వెంకటేష్ పిలుపు...





**ఆలేరు జనవరి 12. (అఖండభూమి న్యూస్):** యువత మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని తూర్పు గూడెం సర్పంచ్ దూపటి లక్ష్మీ వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో నిర్వహించిన యువజన ఉత్సవాలలో భాగంగా గ్రామంలోని మహిళలకు, యువతులకు ముగ్గుల పోటీలు, యువకులకు డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఆమె ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ యువత మంచి సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకొని, సమాజంలో ముందుండి, ఆర్థిక స్వావలంబన, మహిళల సాధికారత కోసం కృషి చేయాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మాదకద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆన్లైన్ బెట్టింగ్లకు యువత, ఉద్యోగస్తులు అలవాటు పడి, అప్పుల పాలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి చదువు చదివి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని తమ జీవితాలతో పాటు మంచి సమాజాన్ని క్షమించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముగ్గుల పోటీలలో మహిళలు సృజనాత్మకతను వెలికి తీసి, క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు యువత మధ్యన మంచి స్నేహ పూర్వక సంబంధాలను మెరుగుపరుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏదుల సందీప్, కొత్తోజు జానమ్మ, చంద్రగిరి అలివేల, నవ్య, మాదాస్ హృదయమేరి, సురేష్, నరసింహ, స్రవంతి, రేణుక, పవిత్ర, అభినయ, మౌనిక, శిరీష, మనస, దీక్షిత, సంగీత, శ్రీవాణి, మానస, మహేశ్వరి, హరి పుష్పం, శివ, అశోక్, శ్రీకాంత్, నరేందర్, మల్లేష్, సాయి, చందు, ఎలేందర్, యశ్వంత్, రంజిత్, నితిన్, కరుణాకర్, అరవింద్, ఓంకార్, మనీష్, అభి, బాలాంజన్, సాయి, రాము, జగదీష్, తదితరులు పాల్గొన్నారు....

# మన ఊరు, మన స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రభుత్వ విప్ బీర్ల...







**ఆలేరు జనవరి 12.(అఖండభూమి న్యూస్):** మన ఊరు, మన స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మన ఊరు, మన స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించబడడం శుభపరిణామం అని అన్నారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని అది ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. మన ఊరు, మన స్వచ్ఛత అనే ఆలోచన ఎంతో మంచిదని కితాబిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి గ్రామం వరకు పరిశుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. మందనపల్లి గ్రామం చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అన్ని గ్రామాలు మందనపల్లి ని ఆదర్శంగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షున్ని సత్కరించిన : బోడ స్వామి...!





**హైదరాబాద్ జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర నూతనంగా ఎన్నికైన టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడానికి ముందుగా ఈరోజు హైదరాబాద్ లో హరిత టూరిజం ప్లాజా లో ఏర్పాటు చేసిన ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ మరియు ఎస్సీ సంఘాలకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నను గజమాలతో సత్కరించి, హార్దిక శుభాకాంక్షలు, ముందస్తుగా భోగి, మకర సంక్రాంతి, కనుమ పండగల శుభాకాంక్షలు తెలిపిన నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి తెలిపారు..

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం

రక్తదానంలో కృషి చేస్తున్న సంస్థలకు జాతీయ పురస్కారాలను అందజేత..

147 యూనిట్ల రక్తసేకరణ..

రక్తదాతలను అభినందించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి,ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 12 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమయని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన డాక్టర్ బాలు,జమీల్ హైమద్,డాక్టర్ వేద ప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ లను అభినందించడం జరిగింది. వివేకానంద జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి రక్తదాతల 19వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో రక్తదాన కార్యక్రమాలలో కృషి చేస్తున్న సంస్థలకు,రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు,2025వ సంవత్సరంలో మూడుసార్లు రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాతలకు, రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న వారికి మోటివేటర్ అవార్డులను ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందజేయడం జరిగింది.రక్త దాతల సేవలు వెలకట్టలేని వని వారిని అభినందించాలని ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం ఈ అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రక్తదాతల సేవలను గుర్తించాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నదని అన్నారు.హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారి సహకారంతో రక్తదానం చేసిన రక్తదాతలకు బ్యాగులను అందజేసి తల సేమియా సికిల్స్ సొసైటీ,కెబిఎస్ బ్లడ్ బ్యాంక్,సిటీ న్యూరో,స్పర్శ, మాతృశ్రీ,మోక్ష, వేద గ్యాస్ట్రో వైద్యశాలలు,ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఫౌండేషన్ సహకారంతో అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని 78 మందికి అవార్డులను అందజేసి అభినందించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాల నిర్వహిస్తామని రక్త కొరతతో ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోనే ఈ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.

# చలో ఖమ్మం....

సిపిఐ 100 వసంతాల ఉత్సవ ముగింపు వేడుకల విజయవంతం కోసం కృషి చేయాలి....

సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి పిలుపు...




**భువనగిరి జనవరి 12. (అఖండభూమి న్యూస్):** సిపిఐ పార్టీ వంద వసంతాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు ప్రజలను చేయాలని జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్లు పూర్తి అయ్యాయని అన్నారు. విప్లవ పోరాట ఘట్టాలు, వెలకట్టలేని త్యాగాలు సిపిఐ పార్టీ చేసిందని చెప్పారు. పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన ఎర్రజెండా పునర్వైభవం కోసం పార్టీ శ్రేణులు పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పేదలకు అండ సిపిఐ జెండా అని తెలిపారు. దున్నేవాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిపెట్టిన ఘనమైన చరిత్ర సిపిఐ పార్టీది అని స్పష్టం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారతదేశ గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులను కోరారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, 40 దేశాల ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి, దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా జాతి పొందిందని చెప్పారు. స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో అనేకమంది ఉరికంబాలు ఎక్కి, ప్రాణ త్యాగాలు చేసిన వీర చరిత్ర గల సిపిఐ పార్టీ, దేశ స్వాతంత్రం కోసం, మోడల్ సంస్థానాల విముక్తి కొరకు, తాడిత, పీడిత జనావళి కొరకు వేలాదిమంది పార్టీ శ్రేణులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్రం పొందిన అనంతరం దేశంలో రైతుల కొరకు వ్యవసాయ సంస్కరణలు, కార్మికుల కొరకు కార్మిక చట్టాలు, ప్రైవేట్ రంగంలో ఉన్న బొగ్గు గనులు, బ్యాంకులు, భీమా రంగం, ఆర్టీసీ లాంటి సంస్థలను జాతీయకరణ కోసం ఉద్యమాలు చేపట్టి, సాధించడంలోనూ సిపిఐ పార్టీ కృషి విడదీయలేనిదని అన్నారు. స్టీలు, సిమెంట్, దేశ రక్షణకు సంబంధించిన అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేయించడంలో సిపిఐ నిర్వహించిన పాత్ర మరువరానిదని తెలిపారు. భారతదేశ పార్లమెంటరీ చరిత్రలో ఆనాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ దేశ ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి నాటి కమ్యూనిస్టు పార్టీ సభ్యులు భూపేష్ గుప్తా, హిరేణ్ ముఖర్జీ, ఇంద్రజిత్ గుప్తా లాంటి కమ్యూనిస్టు మేధావులు విలువైన సూచనలు దేశ అభివృద్ధికి అందించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అని స్పష్టం చేశారు. మొదటిసారిగా 1952లో జరిగిన ప్రథమ పార్లమెంటు ఎన్నికలలో నెహ్రూ కంటే అధిక మెజార్టీ పొందిన గొప్ప వ్యక్తి రావి నారాయణరెడ్డి తో పాటు 1957, 1962 లోను తెలంగాణ ప్రాంతం నుండి గెలిచిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు పార్లమెంటు, శాసనసభలో తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం గల మెత్తిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నీళ్లు, నిధులు, హేమ కాలలు జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు పార్లమెంట్, శాసనసభలో ప్రభుత్వాలను ప్రశ్నించిన పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రజా సమస్యలపై, భూ సంస్కరణలు, ఇళ్ల స్థలాలు, పారిశ్రామికరణ, వ్యవసాయ అభివృద్ధి తదితర అంశాలపై ఉద్యమాలు చేపట్టి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు ముందుగా అంగీకారం తెలిపి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించిన సిపిఐ పార్టీని ప్రజలు నిరంతరం ఆదరిస్తున్నారని అన్నారు. నాశనం నాగార్జునసాగర్, శ్రీరామ్ సాగర్ లాంటి అనేక నీటిపారుదల ప్రాజెక్టుల కొరకు పోరాడి, వెనుకబడిన ప్రాంతాలకు సాగు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించామని వివరించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలను నెలకొల్పాలని ఉద్యమాలు చేపట్టింది సిపిఐ పార్టీ అని అన్నారు. వెనకాబడిన ప్రాంతాలకు కృష్ణ, గోదావరి జలాలను మళ్లించాలని ఉద్యమాలు చేపట్టి, సాధించుకున్నప్పటికీ నేటికీ అనేక ప్రాజెక్టులు పూర్తికాక, నత్త నడకలు నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశంలో అనేక పార్టీలు ఉద్భవిస్తూ, తెర మరుగు కావడం మనం నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు. ధనస్వామ్యం, కార్పొరేటు స్వామ్యం, రాజ్యమేలుతున్న ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ తన బలానికి తగ్గ విధంగా శాసనసభ, పార్లమెంటు లో ప్రాతినిధ్యం పొందా లేకపోయినప్పటికీ లక్షలాదిమంది పార్టీ సభ్యులు, కోట్లాదిమంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థి, యువజనులు, మహిళలు, ఉపాధ్యాయులు, దళితులు, గిరిజనులు, సన్న, చిన్న కారు, వ్యాపారస్తులకు ప్రాతినిధ్య వహిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అని చెప్పారు. భారతదేశంలోని వామపక్షాలౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి, కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, నేను ఎక్కడున్నా రైతాంగ వ్యతిరేక విధానాలపై, మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టవలసిన తక్షణ కర్తవ్యం ఉన్నదని పిలుపునిచ్చారు. భారతదేశంలో నేడు కార్పొరేట్ సంస్థలు, అంతులేని దోపిడీ నేపథ్యంలో సమగ్రత, సమైక్యత, సౌభ్రాతత్వం, సమానత్వంతో కూడిన లౌకిక ప్రజాస్వామ్య భారతదేశ కొరకు నిలకడగా ఉద్యమిస్తూ, ఉజ్వల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. సిపిఐ 100 వసంతాల ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించారు బహిరంగ సభకు దేశ నలుమూలల నుండి లక్షలాదిమంది పార్టీ శ్రేణులు పాల్గొననున్నారని చెప్పారు. ఈ బహిరంగ సభకు జిల్లా నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, నాయకులు భాస్కర్, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, మధు, తదితరులు పాల్గొన్నారు....

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు




**సూర్యాపేట, జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరిగిందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫి రెన్స్ అనంతరం అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అన్నారు.తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్స్ లు, ఎన్నికల సామాగ్రి ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ కే జెసీతారామారావు, ఆర్డీఓ వేణు మాధవ్,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రాయితీ యంత్రాల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎంపీ లు....





**ఆలేరు జనవరి 12.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోమవారం నాడు వ్యవసాయ యాంత్రీకరణ రాయితీ యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం లో భాగంగా రాయితీపై యంత్రాలను అందజేయడం సంతోషకరమని అన్నారు. అనంతరం వారు రైతులతో కలిసి ముచ్చటించారు. అనంతరం మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంపొందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. వ్యవసాయ యాంత్రికరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. ఆధునిక యంత్రాల వినియోగంతో వ్యవసాయ ఖర్చులు తగ్గి, అధిక దిగుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆలేరు తహసిల్దార్ ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, డీఈవో వెంకటరమణారెడ్డి, రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీలత, యాదగిరిగుట్ట ఏడిఏ శాంతి నిర్మల, ఆలేరు ఏడిఏ శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గం లోని ఎనిమిది మండలాలకు చెందిన వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, రైతులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కోటయ్యాగూడెం క్రికెట్ టోర్నమెంట్‌లో సిడిఆర్ యూత్ ఘన విజయం...!





**జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మండలం కోటయ్యాగూడెం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా ముగియగా, ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన సిడిఆర్ (చండూరు) యూత్ జట్టు ఘనవిజయం సాధించి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన సిడిఆర్ యూత్ జట్టుకు బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి (టామ్ రెడ్డి) అందజేసిన 40,000 రూపాయల నగదు బహుమతిని మరియు ట్రోఫీని నిర్వాహకులు అందజేయగా, ద్వితీయ బహుమతిని గుంద్రపల్లి సర్పంచ్ ఉజ్జిని ఉషా-అనిల్ రావు అందజేశారు..ఈ సందర్భంగా విజేతలను కురుపాటి సుదర్శన్, బోడ శ్రీకాంత్, కారింగ్ రవీందర్, సంగెపు శివ, భీమనపల్లి ముత్యం ప్రత్యేకంగా అభినందించారు. యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరక దారుఢ్యానికి ఎంతో మేలు చేస్తాయని గ్రామ ప్రముఖులు పేర్కొనగా, భారీ నగదు బహుమతి గెలుచుకున్న సిడిఆర్ యూత్ సభ్యులు తమ విజయాన్ని ఘనంగా జరుపుకుంటూ టోర్నమెంట్ కమిటీకి, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో కోటయ్యాగూడెం క్రీడా మైదానం సందడిగా మారింది..

# అభివృద్ధిపై అసూయతోనే జగన్ దుష్ప్రచారం : ప్రత్తిపాటి

ప్రజల ఆస్తుల్ని కబళించే ప్రయత్నమే జగన్ ను 11 స్థానాలకు పడేసింది.

పట్టాదారు పాసు పుస్తకాల తప్పులని రెవెన్యూ యంత్రాంగం త్వరగానే సరిచేస్తుంది.

యడ్లపాడు మండలం తిమ్మాపురంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీచేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు.

బొడ్డురాయి వార్షికోత్సవంలో పాల్గొని ప్రజలకు అన్నవితరణ చేసిన ప్రత్తిపాటి, ఎంపీ.







**చిలకలూరిపేట జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ సొమ్ముతో పాటు.. తమ ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను ప్రజలు ఎప్పటికీ మరువలేరని, కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్నఆదరణ, చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే అసూయంతో జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, కూటమి నాయకులతో కలిసి యడ్లపాడు మండలం తిమ్మాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలిద్దరూ ప్రభుత్వ నిధులు, గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, పలువురు దాతల సహకారంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇరువురూ రాజుముద్రతో ముద్రించిన ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలను స్వయంగా రైతులకు అందచేశారు. తర్వాత గ్రామంలోని బొడ్డురాయి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించి, భక్తులకు అన్నవితరణ చేశారు. స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ఇరువురూ విలేకరులతో మాట్లాడారు.

**జగన్ ను 11 స్థానాలకు పడేసింది..!**

ప్రజల భూములు, ఆస్తులు కబళించాలన్న ప్రయత్నమే జగన్ ను 11 స్థానాలకు పడేసిందని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకురావడం ద్వారా జగన్ తన పతనానికి తానే నాంది పలికాడన్నారు. పాసు పుస్తకాల్లోని తప్పులపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రెవెన్యూ యంత్రాంగం వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తుందన్నారు. జగన్ తన ఫొటోతో పాస్ పుస్తకాలు వేసుకుంటే. కూటమిప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో వాటిని ముద్రించిందన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించేందుకు దాతలు ముందుకొచ్చారని చెప్పారు. గ్రామస్తులకు అవసరమైన శ్మశాన స్థలాన్ని రూ.25 లక్షలతో కొనుగోలు చేసి, మరో రూ.30 లక్షలతో దాన్ని అభివృద్ధి చేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. గ్రామస్తులు అయిన ఆలూరి శ్రీనివాసరావు పేదల ఇళ్ల స్థలాల కోసం 2 ఎకరాలు దానం చేయడానికి ముందుకురావడంపై ప్రత్తిపాటి ఆయన్ని ప్రత్యేకంగా అభినందించారు. దాత నాగండ్ల రాంబాబు సహకారంతో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషాన్నిచ్చిందన్నారు. దళితవాడలో వాలీబాల్ కోర్టును కూడా అభివృద్ధి చేశారన్నారు. గ్రామాభివృద్ధికోసం గ్రామస్తులంతా ఐక్యంగా పనిచేయడం నిజంగా గర్వించాల్సిన విషయమన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ముద్దన సాంబశివరావు, బొడ్డపాటి సాంబశివరావులు తిమ్మాపురంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మనసులు గెలిచారని ప్రత్తిపాటి ప్రశంసించారు. నారా-నందమూరి కుటుంబాలకు తిమ్మాపురం గ్రామం అత్యంత ప్రీతిపాత్రమైనదని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి మంత్రి లోకేశ్ సతీమణి బ్రాహ్మణిని ఆహ్వానించనున్నట్టు ఆయన తెలిపారు.

**ఐక్యతే అభివృద్ధి పథన నిలిపింది : ఎంపీ లావు**

తిమ్మాపురం గ్రామాభివృద్ధిలో గ్రామస్తుల ఐక్యత చూస్తే ముచ్చటేస్తోందని, వారందరి సమష్టి సహకారమే నేడు గ్రామాన్ని అభివృద్ధిపథన నిలిపిందని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన చెప్పారు. అభివృద్ధిలో తిరుగులేని విధంగా తిమ్మాపురం మారాలని, నియోజకవర్గంతో పాటు జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఎంపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మద్దిరాల మ్యాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా రత్తయ్య, తేళ్ల సుబ్బారావు, పోపూరి వెంకయ్య, కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలినేని శేఖర్, ఎంపీటీసీ రాజేష్, రాజేశ్వరి, సర్పంచి ప్రభావతి, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చొప్పెల్ల గ్రామంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న బండారు శ్రీనివాస్





**ఆలమూరు, జనవరి 12(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ముందుగానే సోమవారం సంక్రాంతి పండుగను గ్రామ ప్రజలు అపూర్వమైన ఉత్సాహం,ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన పాల్గొనడం ద్వారా కార్యక్రమానికి రాజకీయంగా, సామాజికంగా మరింత ప్రాధాన్యత ఏర్పడింది. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య ఆధ్వర్యంలో ఈ సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలతో ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా, చిన్నారుల నుంచి వృద్ధుల వరకు సుమారు నలభై మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.రంగురంగుల ముగ్గులు, సంప్రదాయ డిజైన్లు, సాంస్కృతిక ప్రతీకలతో మరింత శోభాయమానంగా మార్చాయి. మహిళలు తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శిస్తూ సంక్రాంతి సంప్రదాయాల గొప్పతనాన్ని మరోసారి చాటారు.ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురికి నిర్వాహకులు బహుమతులు అందజేసి, ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేక బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి అబ్బిశెట్టి ప్రసన్న(చొప్పెల్ల), రెండవ బహుమతి దేవరపూడి దుర్గ (మూలస్థానం), మూడవ బహుమతి కోళ్ల సీతామహాలక్ష్మి(చొప్పెల్ల). మొదటి బహుమతి గ్రైండర్, రెండవ బహుమతి మిక్సీ, మూడవ బహుమతిగా కుక్కరు ఇచ్చినారు. కార్యక్రమం అంతటా ఉత్సవ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు గ్రామాల్లో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని,మన సంప్రదాయాలను కాపాడుకుంటూ, వాటి ప్రాముఖ్యతను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, వీర మహిళలు, స్థానిక జనసేన పార్టీ నాయకులు దంగేటి బాపనయ్య, సోము పోతురాజు, నాగిరెడ్డి మహేష్, పల్ల శ్రీనివాసు, మద్దిరెడ్డి బాల, దంగేటి పెద్ద సత్యనారాయణ, గళ్ళ మణికంఠ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగు సాంప్రదాయాలు ఉట్టిపడేలా జగ్గంపేటలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

రంగురంగుల ముగ్గులతో పండుగ సంబరాలకు ప్రత్యేక శోభ...

హాజరైన జ్యోతుల నెహ్రూ దంపతులు, జ్యోతుల నవీన్ దంపతులు...

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత....





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి అంటే మొదటగా గుర్తుకు వచ్చేది రంగవల్లులు, గొబ్బెమ్మలేనని, పల్లెల్లో సంక్రాంతి పనులు మొదలు అయ్యేది కూడా నెల ముగ్గు పెట్టడం తోటే అని, రంగవల్లులు భారతీయ సంస్కృతిలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. జగ్గంపేటలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల నృత్యాలు, భోగి మంటలు, రంగవల్లులు గొబ్బెమ్మలు, కోలాటాలు, కూచిపూడి నృత్యాలు ఇలా అన్ని రకాల సంక్రాంతి సాంస్కృతిక కార్యక్రమాలతో శోభాయ మానంగా జరిగింది. ఈ కార్యక్రమాలను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు ప్రారంభించారు. మరో అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ, జగ్గంపేట మహిళా శక్తి ఆధ్వర్యంలో పిండివంటలు వండి ఎంతో చక్కగా ఏర్పాటు చేశారు తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర ఆధ్వర్యంలో వచ్చిన వారందరికీ ప్రసాదం పంపిణీ, వివిధ వర్ణాలతో మహిళలు తీర్చిదిద్దిన రంగవల్లులను ఆయన పరిశీలించారు.మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి, పండుగ సంబరాలకు ప్రత్యేక శోభను చేకూర్చడానికి, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయడానికి ఈ సంక్రాంతి సంబరాలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం విజేతలకు, పాల్గొన్న వారందరికీ కన్సొలేషన్ బహుమతులు అందజేసిన జ్యోతుల లక్ష్మీదేవి వివిధ రకాల కూచిపూడి నృత్యాలు, కోలాటాలు, బుర్రకథలు, ఉయ్యాలలు ఆహుతులను అలరించాయి. జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు కోడిపందాలు నిర్వహించి కోడిపందాలు సాంప్రదాయ క్రీడని దానిని కొంతమంది బెట్టింగ్ రాయుళ్లు జోద క్రీడగా మార్చారని అందరూ సంతోషంగా కుటుంబంతో సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవాలని ఎవరూ కూడా జోధాలకు పాల్పడవద్దని కోరారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు మండలాల ఎంపీడీవోలు ఎంతో చక్కగా ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో జగ్గంపేట జగ్గంపేట నియోజకవర్గం లోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కుటమి నాయకులతోపాటు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వై పాలెం రెండవ రోజు ఎడ్ల పందాలు సంక్రాంతి సంబరాలు.





**యర్రగొండపాలెం,జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** సంక్రాతి పండుగ సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో నియోజకవర్గ వై కా పా శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న సంక్రాతి సంభారాలలో భాగంగా ఎద్దుల లాగుడు పోటీలు రెండవ రోజుకు చేరాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రాహ్మనందరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ కె శ్యామల, కొండేపి నియోజక వర్గ పరిశీలకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో పలు ప్రాంతాలనుండి భారీ స్థాయిలో పాల్గొని సంక్రాతి సంబరాలలో పలుపంచుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తు యర్రగొండపాలెం చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఎన్నడు జరుగని రీతిలో రాష్టంలోనే భారీ స్థాయిలో సంక్రాతి వేడుకలు నిర్వహించడం సంతోషకరమని,ఈ పండుగ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందకరమని, అంతేకాకుండా ఇటువంటి భారీ కార్యక్రమ ఆరంభ కర్త అయిన తాటిపర్తి చంద్రశేఖర్ కు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా జరపాలి

టిడిపి మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** మకర సంక్రాంతి సందర్భంగా నాతవరం మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల్లో సంక్రాంతి సంబరాలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తో సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉట్టిపడే విధంగా మహిళలతో కోలాటములు చిడతల భజనలు హరి భజనలు మహిళలు చిన్నపిల్లలచే ముగ్గులు పోటీలు నిర్వహించాలని కనుమరుగవుతున్న సాంప్రదాయాన్ని మరల కనపరిచే విధంగా అందరూ చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు పిన్ని రెడ్డి జోగారావు రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అఖండ భూమి దినపత్రిక ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు

డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమి సంచలన దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి జిల్లా అధికార ప్రతినిధి బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని గ్రామంలో సంగుపాయిలెం గ్రామంలో సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి మాట్లాడుతూ అఖండ భూమి దినపత్రిక ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు అని అఖండ భూమి సంచలన దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండరును ఆవిష్కరించే స్థానమును కల్పించిన స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి తెలుగుదేశం పార్టీ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ క్యాలెండర్ ను రోజువారీ ప్రాముఖ్యతనాణ్యమైన ముద్రణ చేసిన అఖండ భూమి దినపత్రిక యాజమాన్యాన్ని బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఇన్చార్జి బడుగు కృష్ణ ని అభినందిస్తూ డాక్టర్ గ్లోరి యానెట్ మాట్లాడుతూ క్యాలెండరు ఈ దినపత్రిక ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కార దిశగా అడుగులు వేస్తూ దిన దినాభివృద్ధి చెంది దేశవ్యాప్తంగా విస్తరించాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా ఇది ప్రజా ప్రభుత్వం అని ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడుతూ స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ కి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాలికల చదువు.. కొన్ని తరాలకే వెలుగునిస్తుంది : ప్రత్తిపాటి

కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రూ.1.60 కోట్లతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** బాలికలు విద్యతో పాటు.. అన్నిరంగాల్లో బాలురకు ధీటుగా రాణించాలని, ఆడపిల్లలు చదువుకుంటే వారి కుటుంబాలతో పాటు. భవిష్యత్ తరాలకు కూడా వెలుగులు పంచగలరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన చిలకలూరిపేట మండలం పోతవరంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్, విద్యాలయంలో నూతనంగా రూ.1.60 కోట్లతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థినులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. చదువు వల్ల బాలికలకు సమాజంపై అవగాహన పెరుగుతుందని, తమ హక్కులు.. బాధ్యతలు తెలుసుకోవడంతో పాటు.. కుటుంబనిర్వహణను సమర్థవంతంగా నడిపించగలరని ప్రత్తిపాటి తెలిపారు. పాఠశాలలో ఉన్నప్పుడే ప్రతి బాలిక ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని తన విద్యాభ్యాసం కొనసాగించాలని ప్రత్తిపాటి సూచించారు. విద్యాబుద్ధులు నేర్చిన బాలికలు ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్ ను బాగా తీర్చిదిద్దుకుంటారని, తద్వారా తమ కాళ్లపై తాము నిలబడి, స్వశక్తితో జీవితంలో రాణించగలరని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పేర్కొన్నారు. మంత్రి లోకేష్ కృషి వాళ్ళ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చేసి విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గ్రామ ప్రెసిడెంట్ హజరత్, సైదులు, బాజీ , కరీముల్లా, బుజ్జి, చౌదరి, మున్నా గ్రామ నాయకులు, ఏఈ శివ, అంజిరెడ్డి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ దగ్గర ఉచిత అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సోమవారం కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్న క్యాంటీన్ ఈ వారం జగ్గంపేట కాకతీయ కమ్మ సంఘం ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్నా క్యాంటీన్ సంక్రాంతి సంబరాలు సందర్భంగా గోకవరం రోడ్డులోని ట్రావెల్స్ బంగ్లాలో అన్నా క్యాంటీన్ నిర్వహించారు. ఈ అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు అన్నం వడ్డించి అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమ్మ సంఘం ప్రతినిధి పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈ వారం అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట కాకతీయ కమ్మ సంఘం ఆర్థిక సహాయంతో నిర్వహించామని తొందర్లోనే గోకవరం రోడ్డులోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్ని హంగులతో భవనం పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మల్లి శాలలో వాలీబాల్ స్టేడియం ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

సొంత స్థలంలో రెండు లక్షల అరవైల రూపాయలతో యువతకు సౌకర్యార్థం వాలీబాల్ స్టేడియం నిర్మించిన ఇంజరపు దుర్గ బాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మల్లీశాల గ్రామంలో టిడిపి యువనేత ఇంజరపు దుర్గ బాబు తన సొంత స్థలంలో 2,60,000 రూపాయలతో ఫెడ్లైట్లతో, నెట్ కాంపౌండ్ వాల్ తో వాలీబాల్ స్టేడియం నిర్మించారు. ఈ స్టేడియం ను సోమవారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ప్రారంభించి యువతకు అంకితం చేశారు. అనంతరం యువత కు స్టేడియం నిర్మించిన దుర్గ బాబును అభినందించిన నవీన్ ఈ సందర్భంగా దుర్గ బాబు, రేఖ బుల్లి రాజులు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస లు కాకుండా క్రీడా స్ఫూర్తితో వాలీబాల్ ఆడుకుంటారని తద్వారా దేహ ధృఢత్వం స్పోర్ట్స్ కోటాల ఉద్యోగాలు వంటి అవకాశాలు లభిస్తాయని ఈరోజు నా సొంత స్థలం లో రెండు లక్షల అరవై రూపాయలతో ఈ స్టేడియం నిర్మించామని మా యువనేత జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, అత్తులూరి నాగబాబు, దేవరపల్లి మూర్తి, పల్లెకొండ భద్రం, సర్వసిద్ధి రాము,ఎస్సై టి. రఘునాథరావు, అత్తులూరి శ్రీనుబాబు, సియాదుల పెద్దకాపు, ఎస్ఎ గపూర్, ఆకుమర్తి గణేష్, చింతా భద్ర రావు, వి సుబ్రహ్మణ్యం, కురుమళ్ళ శ్రీను, ఎన్ వీరబాబు, కొండేపూడి వెంకటరమణ, గానింకల లకు, కొండేపూడి భీమరాజు అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావును ఘనంగా సత్కరించిన మాజీ సర్పంచ్ బొండా శ్రీనుబాబు



**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పోతుల మోహనరావును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన సుబ్బయ్యమ్మపేట గ్రామ మాజీ సర్పంచ్ బొండా శ్రీనుబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు, బొండా శ్రీను ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మా అభిమాన నాయకులు పోతుల మోహన రావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశామని ఆయన ఆ భగవంతుని ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదుల అనుగ్రహించాలని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కిన సుదర్శన్ రావు టిడిపి సెక్రెటరీ భూసాల సింహాద్రి, దాసరి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి
మంగళవారం 13-01-2026

# పందెం రాయుళ్ల పై పోలీసుల ఉక్కు పాదం

కోడిపందాల బరులను ధ్వంసం చేసిన పోలీస్ మరియు రెవెన్యూ శాఖ




**శంఖవరం జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ గారు ఉత్తరుల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ డి శ్రీహరి రాజు గారు మరియు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి సూర్య అప్పారావు గారి సూచనల మేరకు అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలునిర్వహించారు.కోడిపందాలకు తయారుచేసిన బరులను డిప్యూటీ తాసిల్దారు గారు మరియు అన్నవరం ఎస్ఐ గారు జాయింట్ గా సందర్శించి సదరు తయారు చేసిన బరులను ట్రాక్టర్ తో దున్నించి ధ్వంసం చేసి మరియు వేసిన షామియానా టెంట్లను తొలగించారు. ఈ సందర్భంగా అన్నవరం ఎస్సై శ్రీ హరిబాబు మాట్లాడుతూ,హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం ఎవరైనా జూద క్రీడలు మరియుపేకాట,గుండాట,కోడిపందాలు అశ్లీల నృత్యములు మొదలగునవి నిర్వహించిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గ్రామాభివృద్ధికి మౌలిక సదుపాయాలు మంజూరు చేయాలి



**జి.మాడుగుల. జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం పెదాలువ్వాసింగి పంచాయతీ పరిధిలోని కందులుగదే గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను మంజూరు చేయాలని బీజేపీ యువమోర్చా జి.మాడుగుల మండల అధ్యక్షుడు కోరాబు శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తరాబుసింగి, వసబంద, కందులుగదే, చిన్నబంధవీధి ప్రాంతాలకు నూతన రోడ్లు, కరకపల్లి వయా 150 మీటర్ల బ్రిడ్జి రోడ్, జోహారు వయా 200 మీటర్ల తారు రోడ్డు, పాఠశాల భవనం, అంగన్‌వాడీ భవనం, సీసీ రోడ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కందులుగదే గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి గ్రామానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ విషయాన్ని సచివాలయ సిబ్బందికి కూడా తెలియజేయాలని వినతిలో పేర్కొన్నారు. గ్రామ ప్రజల తరఫున ఈ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అపదలో ఉన్న రైతుకు అండగా నిలిచిన వైఎస్సార్సీపీ నేతలు



**నందికొట్కూరు జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** మిడుతూరు మండలం పీరుషాపేట గ్రామానికి చెందిన రైతు రంగస్వామి జత ఎద్దులు ఇటీవల ప్రమాదవశాత్తు గ్రానైట్ గుంతలో పడి మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ నేతలు వెంటనే స్పందించి రైతు కుటుంబానికి భరోసా కల్పించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి తన సొంత నిధులతో రెండు ఎద్దులను కొనుగోలు చేసి రైతు రంగస్వామి కుటుంబానికి అందజేశారు. అలాగే రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కూడా ఆర్థిక సహాయం అందించి రైతుకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు సంక్షేమమే వైఎస్సార్సీపీ ప్రధాన లక్ష్యమని, కష్టాల్లో ఉన్న రైతులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కె. జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడు భరత్ రెడ్డి, యువ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, పాల డైరెక్టర్ శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దండుగల శ్రీరాములు, వాలంటరీ విభాగం మండల అధ్యక్షుడు సంపంగి శివకృష్ణ, అలాగే బాలు, రాము, శివ, సాములు తదితరులు పాల్గొన్నారు

## తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య



**నందికొట్కూరు జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** సోమవారం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొని రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, నియోజకవర్గ అభివృద్ధి, రైతుల శ్రేయస్సు కోసం స్వామివారిని ప్రార్థించారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ అధికారుల ఆశీస్సులు స్వీకరించి, తిరుమల ఆలయ సంప్రదాయాల ప్రకారం తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులతో కలసి కొంత సమయం గడిపిన ఎమ్మెల్యే జయసూర్య స్వామివారి కృపతో ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు యాదవ్, సర్వోత్తమ రెడ్డి, లింగస్వామి గౌడ్, రమేష్ రెడ్డి, హరి, భాస్కర్ రెడ్డి, సుధాకర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొని శ్రీవారి దర్శనం చేసుకున్నారు.

## మోదుకూరు గ్రామంలో సంక్రాంతి ముగ్గుల సందడి - సింజెంటా ఆధ్వర్యంలో పోటీలు.




**ఆలమూరు, జనవరి 12(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం మోదుకూరు గ్రామం సంక్రాంతి సంబరాలతో కళకళలాడింది. ప్రముఖ బహుళ జాతి కంపెనీ అయిన సింజెంటా ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు గ్రామానికి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు గ్రామ మహిళలు అపూర్వమైన ఉత్సాహం చూపారు. ప్రతి ఇంటి ముందు వేసిన రంగురంగుల ముగ్గులు మహిళల కళా ప్రతిభకు అద్దం పట్టాయి. సంప్రదాయం, సృజనాత్మకత, సంస్కృతి ఒకే చోట కలిసినట్టుగా ఈ కార్యక్రమం నిలిచింది.ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సింజెంటా కంపెనీ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్థులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహిళలను ప్రోత్సహించారు.సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ, మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చిన ఈ ముగ్గుల పోటీలు మోదుకూరు గ్రామంలో సంక్రాంతి పండుగకు మరింత శోభను చేకూర్చాయి. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతిని కాపాడడమే కాకుండా, సమాజంలో ఐక్యతను పెంచుతున్నాయి.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో నూతన సంస్కరణలు

గ్రామాణాభివృద్ధిలో ఏపీ దేశానికే ఆదర్శం

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెలు ప్రగతి కాంతులతో విరాజిల్లుతున్నాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. సోమవారం ఆయన చిలకలూరిపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో నిర్వీర్యమైన పంచాయతీ రాజ్ వ్యవస్థకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు జీవం పోశారని కొనియాడారు.గ్రామ స్వరాజ్యం" అంటే కేవలం మాటలు కాదని, చేతల్లో చూపిస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని బాలాజీ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పాత రోడ్లకు మరమ్మతులు, కొత్త రహదారులు, మినీ గోకులాలు, మ్యాజిక్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి పనులతో గ్రామాలు కొత్త రూపు సంతరించుకుంటున్నాయని వివరించారు.



ఏపీ గ్రామాణాభివృద్ధి దేశానికే ఆదర్శం..

నాటి వైసీపీ పాలనలో సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వెళ్లాలంటే గుంతల రోడ్లు, అపరిశుభ్రత చూసి ప్రజలు భయపడేవారని, కానీ నేడు ఆ పరిస్థితి మారిందని బాలాజీ గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులను దారి మళ్ళించి పల్లెలను అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించి వరల్డ్ రికార్డ్స్ సాధించారని, గత ప్రభుత్వంలో అణిచివేసిన గ్రామ స్వరాజ్యాన్ని పవన్ కళ్యాణ్ మళ్ళీ పట్టాలెక్కించారని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. పల్లెపండగ 1.0 కింద 4,300 కి.మీ. మేర రహదారులు పనులు చేపట్టారని, పల్లెపండగ 2.0 ద్వారా 10 వేల కి.మీ. రోడ్ల పనులు చేపడుతున్నారని వివరించారు. రైతులకు రూ.375 కోట్లతో 25వేల మినీ గోకులాలు మంజూరు చేశారని, రాష్ట్రీయ గ్రామస్వరాజ్ యోజన, ఉపాధిహామీ పథకంలో కలిపి 609 పంచాయతీ భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.406 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులతో 15 వేల పనులు చేపట్టనున్నారని, ఇందులో బస్ షెల్టర్లు, దుకాణ ప్రాంగణాలు, కాలువలు, సామాజిక మరుగుదొడ్లు, గ్రామాల ముందు స్వాగత ద్వారాలు, రక్షిత తాగునీటి పథకాలకు మరమ్మతులు వంటి పనులు మంజూరుచేశారని చెప్పారు. "పల్లె బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అనే సిద్ధాంతంతో పనిచేస్తున్న జనసేనాని నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పెంటేల బాలాజీ ధీమా వ్యక్తం చేశారు.

# సార్లంక గ్రామంలో భారీ అగ్ని ప్రమాదం





**రౌతులపూడి జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం సారలంక గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం జరిగింది పండగ సందర్భంగా గ్రామవాసులు అందరూ సంత కి వెళ్లిన సమయంలో ఈ ఘటన జరగడం వల్ల ప్రాణనష్టం తప్పింది. ఊరంతా40 ఇళ్లు బూడిదవు మేఘాల్లో మునిగిపోయాయి.బాధితుల దారుణ స్థితి లో వున్నారు.గ్రామస్తులు తినడానికి తిండి కట్టుబట్టలు లేకుండా దీనస్థి పద్దారు పిల్లలతో దిక్కులేని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం తక్షణ సహాయం చేసి పునరావాస కేంద్రాలకు తరలించాలని కోరుకుంటున్నారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఘటనపై తక్షణమే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అగ్నిమాపక పోలీసు రెవెన్యూ అధికారులు సహాయం అందించేలా ప్రత్యేక సూచనలు చేశారు పార్టీ శ్రేణులకు బాధితులకు దుస్తులు ఆహారం దీపాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు.రౌతులపూడి ఎస్.ఐవెంకటేశ్వరరావు ఘటనస్థలానికి చేరుకొని బాధితులను సమీప ప్రభుత్వ భవనాలకు తరలించారు. ప్రజల అవసరాలను తీర్చేందుకు చర్యలు పొందుపరచారు ఈ సంఘటనలో ప్రభుత్వ సంస్థల సహకారం కీలకంఅని తెలియచేస్తున్నారుశ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

# ప్రకృతి వ్యవసాయ రైతులకు పి జి ఎస్ సర్టిఫికేషన్ వల్ల ప్రయోజనాలు





**వెల్దుర్తి జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతి వ్యవసాయ రైతులకు పి జి ఎస్ గ్రూప్స్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ మేడం తెలియజేశారు. కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలం కలగొట్ల గ్రామంలో సోమవారం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ మాధురి మేడం అలాగే స్టేట్ మార్కెటింగ్ తిమాటిక్ లీడ్ బిజయ్, కన్సల్టెంట్ లక్ష్మయ్య, పి యం హర్ష , సందీప్ కుమార్, సీఎస్ఏ చంద్ర కళ, లక్ష్మీ, తదితరులు గ్రామంలోని కురువ పరమేశ్వరుడు గారి ప్రధాన పంట కంది పంట ఏ గ్రేడ్ మోడల్ మరియు ఏటీఎం మోడల్ 365 డేస్ ఏ విధంగా పంటలు ఉండే విధంగా చేయుచున్నారు అని వారిని అడిగి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే జీవామృతం తయారు చేయు విధానం, ఉపయోగించే విధానం కలిగే ప్రయోజనాలు ఏమిటి అని రైతు పరమేశ్వరుడు గారిని మరియు ఐసిఆర్పిని అడగడం జరిగింది. అనంతరం జిల్లా మార్కెటింగ్ ఎన్ ఎఫ్ ఏ మల్లికార్జున ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పి జి ఎస్ గ్రూపులలోని రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పిజిఎస్ గ్రూప్స్ ఏ విధంగా ఏర్పాటు చేసుకుంటారు ట్రైనింగ్ యాక్షన్ ప్లాన్ మరియు ఫీల్డ్ ఇంప్లిమెంటేషన్ పీర్ అప్రైజల్ ఏ విధంగా చేసుకుంటారు అదేవిధంగా కౌలు రైతులను పీజీఎస్ గ్రూపులలో ఎలా ఎంటర్ చేస్తారు వారికి ఉన్న అర్హతలు ఏమిటి ఈజీఎస్ గ్రూపులు ఇంకా ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేయడానికి ఏ విధమైన సహాయ సహకారములు కావాలి అని ఫీల్డ్ సిబ్బందిని, రైతులను అడిగి వివరాలు తీసుకోవడం జరిగింది.ఈనాటి కార్యక్రమంలో వైపి వాసవి, నాచురల్ ఫామింగ్ ఇంచార్జ్ జనార్ధన్, మునిరాజు వి ఏ ఏ ఎస్ అరుణ్, ఖాజా, శ్రావణ్, వెలుగు సిసి రామసుబ్బయ్య ఐ సి ఆర్ పి ఎస్ అయ్యా స్వామి, రాఘవేంద్ర, రామకృష్ణ రవికుమార్,రామకృష్ణారెడ్డి, వెంకటేష్, బాలకృష్ణ, లక్ష్మీదేవి జీవరత్నమ్మ,అరుణ, ఆనంద్ పార్వతమ్మ, జయమ్మ వివో ఏ ఎస్ రామదాసు, వీరయ్య గ్రామ పెద్దలు రైతులు పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరంగా కృషి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**దేవరకద్ర జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం తాను నిరంతరంగా కృషి చేస్తానని అందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారము మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో చెరువు కట్టల పునరుద్ధరణ మరియు సిసి రోడ్ల నిర్మాణానికి, గ్రామ చెరువు అలుగుపై కట్టనిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. తదుపరి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అందరూ ఖుషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది అని ఆయన అన్నారు. రాజకీయాలకు అజితంగా గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వారానికి మూడు రోజులు ప్రజా బాట-పొలం బాట కార్యక్రమానికి శ్రీకారం



చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం కింద ఆయా ప్రాంతాల్లో ఉన్న ఏఈలు, డీఈలు తప్పనిసరిగా వారానికి మూడు రోజులు మంగళవారం, గురువారం, శనివారం పొలంబాట, ప్రజాబాటలో పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. అధికారులు పొలాల్లో వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న వైర్లు వంటి ప్రమాదకర పరిస్థితులను స్వయంగా పరిశీలించి, వెంటనే సరి చేస్తారని ఆయన తెలియజేశారు. దీనితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 24/7 కాల్ సెంటర్ కూడా అందుబాటులో తీసుకువచ్చామని, 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే అధికారులు వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బాలరాజు, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పక్కిరన్న, రాంబాబు, బుచ్చన్న, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ దీపిక, తదితర కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.. ఎమ్మెల్యే




**దేవరకద్ర జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేరు మీద ప్రముఖ వైద్యులతో ఉచిత వైద్య శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యేకు వైద్యులు పరీక్షలు చేశారు. ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాలకు ఒక వరం లాంటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు వైద్య సిబ్బంది వారు ప్రజలు పాల్గొన్నారు.

## స్వామివివేకానంద స్ఫూర్తితో మెలగాలి

ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం మండల పరిధిలోని ,గోపన్ పల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత ,దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని తెలియజేసి, దేవరకద్ర నియోజకవర్గ యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గోపన్ పల్లి సర్పంచ్ బాల్ రాజ్, సురేందర్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, రాంబాబు, బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# కత్తిపూడి గ్రామంలో పేట్రేగిపోతున్న డాన్ శివ..
# ఎస్పీకి పిర్యాదు చేసిన బాధితులు












**జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజకవర్గం,కత్తిపూడి గ్రామంలో గాబు శివ అలియాస్ డాన్ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది... నూతన సంవత్సర దినోత్సవ వేడుకల్లో భాగంగా కత్తిపూడిలో రాత్రి సమయంలో బండి క్రాస్ చేసి వెళ్ళినాడు అనే సాకుతో అదే ప్రాంతానికి చెందిన గాబు శివ అలియాస్ డాన్ మరో ఆరుగురిరితో కలిసి ముత్తిన రామకృష్ణను విచక్షణా రహితంగా కొట్టినారు... గాయాలతో పడివున్న ముత్తిన రామకృష్ణ చనిపోయాడు అనుకొని అక్కడే వదిలివెళ్ళినారు.. దీనితో విషయం తెలుసుకున్న రామకృష్ణ బంధువులు తొండంగి పోలీసులకు పిర్యాదు చేసారు. అదేవిధంగా న్యాయం కోసం కాకినాడ జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చినారు.. అనంతరం తెలుగు జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు కలిసిన బాధితులు వారి గోడును వెళ్లబోసుకున్నారు... ఈ సందర్భంగా బాధితుడు భార్య ముత్తిన దేవితో కలిసి పెద్దింశెట్టి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా దేవి మాట్లాడుతూ పత్తిపాడు నియోజకవర్గం, శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామనికి చెందిన ముత్తిన రామకృష్ణ, వయస్సు 30 సం?రాలు అనే వ్యక్తిని కత్తిపూడి గ్రామానికి చెందిన గాబు శివ అలియాస్ డాన్ శివ, గాబు రాజు, గాబు స్వామితో పాటు మరో ఆరుగురు ది. 31.12.2025 సం? తేదీన రామకృష్ణను చంపడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆమె అన్నారు. రామకృష్ణ చచ్చిపోయాడని వదిలివేసి వెళ్ళిపోయారని చెప్పారు. అదేవిధంగా గాబు శివ అలియాస్ డాన్ గతంలో కూడా కొంత మందిపై దాడిచేసి కొట్టినారని అన్నారు. అలాగే కత్తిపూడి గ్రామములో గాబు శివ అలియాస్ డాన్ రోడ్లపై కత్తులు తీసుకుని బుల్లెట్ బండిపై తిరుగుతూ హంగామా చేస్తూన వీడియోలు సోషల్ మీడియాలో హలచల్ చెయ్యడంతో భయభ్రాంతులకు గురిఅవుతున్నారని ఆమె పేర్కొన్నారు.. ఇప్పటి అయినా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, రాష్ట్ర హోమ్ మంత్రి అనిత, మంత్రి నారా లోకేష్ లు దీనిపై స్పందించి మాకు అండగా నిలబడి ప్రాణరక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.. ముఖ్యంగా బాధితులు గతంలో తొండంగి పోలీసులకు ఫిర్యాదు చేయగా తొండంగి పోలీసులు ముగ్గురు వ్యక్తులపై ఎఫ్.ఐ.ఆర్ నెం. 4/2026 గా ది. 2/1/26 న పై ముగ్గురు వ్యక్తులపై బి. ఎన్. ఎస్. 118(1), 115(2), 351(2) రెడ్ విత్ 3(5) బి. ఎన్. ఎస్.గా కేసు నమోదు చేసారు. ఈ కేసు దర్యాప్తు చేయుచుండగా, పై ముగ్గురు వ్యక్తులు స్టేషన్ బెయిల్ పై బయటకు వచ్చి, ముగ్గురు వ్యక్తులు నన్ను, మా కుటుంబ సభ్యులను.. గ్రామంలో ఉన్న రాజకీయ నాయకుల అండదండలతో, దుర్భాషలు ఆడుతూ మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని, మీకు మా చేతులలోనే చావు ఉన్నదని హెచ్చరిస్తున్నారు.. గొల్లపేట మొత్తం తగలపెట్టి చంపివేస్తామని, గాబు శివ అలియాస్ డాన్ కత్తి పట్టుకొని సోషల్ మీడియాలో కత్తితో ఇక మొదలుపెడదాం అని, నా కుటుంబం మొత్తాన్ని చంపివేస్తామని, మమ్మల్ని ఎవరు ఏమీ చేయలేరని హల్ చల్ చేయుచున్నారు. కావున తమరు ఎంక్వరీ చేసి మా కుటుంబానికి ప్రాణహాని ఉన్న వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవలసిందిగా కాకినాడ జిల్లా పోలీసులను ముత్తిన దేవి కోరారు.

# గృహ ప్రవేశం రోజు అస్సలే ఈ తప్పులు చేయకూడదంట చేస్తే అంతే ఇక









వ్యక్తులపై, కుటుంబంపై వాస్తు అనేది చాలా ఎఫెక్ట్ చూపిస్తుంటుంది. అందుకే వాస్తు బాగుండేలా చూసుకోవాలని చెబుతుంటారు. లేకపోతే చాలా కష్టాలు నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాస్తు శాస్త్ర నియమాలు సరిగ్గా పాటిస్తే మంచి ఫలితాలు పొందడమే కాకుండా, చాలా శుభప్రదంగా కూడా ఉంటుంది. కాబట్టి పండితులు తప్పకుండా వాస్తు నియమాలు పాటించాలని చెబుతుంటారు. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

1 / 5

గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు. గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు.

2 / 5

అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట. అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట.

3 / 5

అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు



తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట. అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట.

4 / 5

అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు. అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు.

# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా

వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్ధాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్థాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను



కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

**మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం**

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**దేవరకద్ర జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి జిల్లా బిజెపి కార్యదర్శి నారాయణరెడ్డి, చంద్రశేఖర్, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వామి వివేకానంద అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు కూడా ముందుకు నడవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్ కుమార్, కృష్ణ, మాధవులు, వెంకటేష్, నిరంజన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో భక్తులకు అన్నదానం..



**దేవరకద్ర జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన వర్కుట్టి నరసింహారెడ్డి యశోద దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని దానిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో ఇచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించడం వస్తున్నది అని ఆలయాల అర్చకుడు నాగరాజు, తెలిపారు. ఈ కార్యక్రమంలో నాన్నగారికి పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది వారు భక్తులు పాల్గొన్నారు.

# యువకులకు క్రికెట్ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే



**దేవరకద్ర జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని అడవి అజిలాపురం గ్రామానికి చెందిన యువకులకు సోమవారం దమగ్నాపురం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి క్రికెట్ కిట్లు అందజేశారు. పంపిణీ చేసిన క్రికెట్ కిట్లు యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే కౌకుంట్ల మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామానికి చెందిన యువకులు కూడా క్రికెట్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాజు గౌడ్, గోపాల్, యువకులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ముగింపు ఉత్సవాల సభను జయప్రదం చేయండి..




**దేవరకద్ర జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** దేవరకద్ర నియోజకవర్గం సీసీ కుంట మండల పరిధిలోని నెల్లికొండి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ముగింపు సందర్భంగా వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈనెల 18 తేదీన ఖమ్మంలో జరిగే లో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు భార్గవి, ఌ దేవరకద్ర నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి ,స్వప్న, డి.మహీబ్, నరసింహులు, దానం మహిబు, అరుణ్ యాదవ్, యం.శ్రీనివాసులు, కె.రాము, యం తిరుమలేష్, రాంబాబు, పాల్గొన్నారు.

# దీన స్థితిలో ఉన్న వృద్ధుడికి సపర్యలు చేసి మానవత్వాన్ని చాటిన స్ఫూర్తి సేవా సమితి













**డోన్ జనవరి 12 (స్ఫూర్తి సేవా సమితి) నంద్యాల జనవరి 12 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలో గత కొంత కాలంగా యాచించుకుంటూ జీవించే లక్ష్మన్న అనే వృద్ధుడికి స్ఫూర్తి సభ్యులు సోమవారం నాడు సపర్యలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. యాచక వృద్ధుడు జుట్టు, గడ్డం పెంచుకొని మాసిన బట్టలతో దూర్వసన వస్తూ ఉండటంతో అది చూసిన స్ఫూర్తి సభ్యులు ఆ వృద్ధుడికి కటింగ్, గడ్డం చేసి, స్నానం చేయించి, కొత్త బట్టలు తొడిగించి, అల్పాహారం అందించి అతనికి కొంత ఉపశమనం కలిగించడం జరిగింది. అచేతన స్థితిలో ఉన్న వృద్ధుడికి స్ఫూర్తి చేసిన సేవలను పలువురు కొనియాడుతూ, స్ఫూర్తి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, వసంత్, భాస్కర్, మ్యాక్స్ ఫోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.